# వైభవంగా సీతారాముల కళ్యాణం

సూర్య వేములవాడ



(వివరాలు 2లో)


కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 23 జనవరి 2024 12పేజీలు


# ఊరూర రామనామస్మరణ

## ఇంటింట దీపాల పండుగ



సూర్య, రాయికల్

అయోధ్యలో బాల రాముడి విగ్రహావిష్కరణ సందర్భంగా ఊరూరా రామనామస్మరణతో మారు మ్రోగి పోగా, సంధ్యాకాల సమయాన దీపాల కాంతులతో పండగ వాతావరణం నెలకొంది. శ్రీ రాఘవుడు నీలిమేఘ శ్యాముడు, ఏకపత్ని వ్రతుడు..సుగుణాల దాముడు,పితృ వాక్య పరిపాలకుడు..రాముని గూర్చి ఇలా చెబుతూ పోతే రామునికి ఎన్నో విశేషణాలు. ఎన్నో ఏళ్లుగా కారణజన్ముడనే అయినా మానవ మాతృడిగా మనలో ఒకడిగా ఈ నేల మీద జీవించినాడు, దశావతారంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందింది రాముడి గాదే,అందుకే రాముడు కల్యాణానికి ఆకాశమంత పందిరి వేసి,ఊరంతా పీటలు వేసి ఏటా ఘనంగా జరుపుతారు.రాముడు జీవితంలోని ప్రతి ఘట్టము వేడుక,మనసెరిగిన వాడు మా దేవుడు శ్రీ రాముడు అంటూ కొలిచే జాతి మన హిందూ జాతి. అందుకే శ్రీరాముడికి ప్రతి గ్రామీణ ఆలయాలు కనిపిస్తాయి.







### కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డును

## గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడం బాధకరం

### - మేయర్ యాదగిరి సునీల్ రావు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ నగరానికి తలమానికంగా మారిన కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డును ఎందుకు తొలగించారో... ఎవరు తొలగించారో అనే విషయాన్ని నగర ప్రజలకు తెలియజే యాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు డిమాండ్ చేశారు. కరీంనగర్ లో సోమవారం రోజు ఓ పత్రిక ప్రకటనలో కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డు తొలగింపు విషయంలో ఘాటుగా (మిగతా 2లో)



## వక్ఫ్ బోర్డు ఆస్తులను సంరక్షించాలి

### - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



సూర్య కరీంనగర్ ప్రతినిధి

జిల్లాలోని వక్ఫ్ బోర్డు ఆస్తులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షణపై అధికారులు, వక్ఫ్ బోర్డు సభ్యులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ తహసీల్దార్లు, సభ్యులు వక్ఫ్ బోర్డు ఆస్థులను పరిశీలించి తదుపరి జరగనున్న సమావేశంలోగా పూర్తిస్థాయి నివేదికను రూపొందించి అందిం చాలని సూచించారు. వక్ఫ్ ఆస్థులను గెజిట్ ప్రకారం ధరణిలో నమోదు చేయాలని. ఆక్రమణలకు గరైనట్లు గుర్తించినట్లయితే వాటిని పరిశీలించి తిరిగి స్వాదీనపరుచుకోవాలన్నారు. వక్ఫ్ ఆస్తులలో అద్దెకు ఇచ్చిన వాటి వివరాలను పరిశీలించాలని, ఇప్పటి వరకు వసూలు చేసిన అద్దే, ఇంకా వసూలు చేయవలసిన వాటి వివరాలను తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) (మిగతా 2లో)

## జిడికె-2ఏ బొగ్గు గనిలో ప్రమాదం

- మైనింగ్ సర్దార్‌కు తీవ్ర గాయాలు, తప్పించుకున్న మరో ఏడుగురు కార్మికులు
- కాలం చెల్లిన టబ్బులను వాడడం ద్వారానే ఈ ప్రమాదం?

సూర్య-గోదావరిఖని:



ఇక్కడి సింగరేణి సంస్థకు చెందిన జిడికె-2ఏ బొగ్గు గనిలో సోమవారం ఉదయం జరిగిన ప్రమాదంలో మందల సమ్మిరెడ్డి అనే మైనింగ్ సర్దార్ కార్మికుడు తీవ్రంగా గాయపడగా మరో ఏడుగురు కార్మికులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వివరాల్లోకి వెళితే గనిలోని 1వ సీమ్, 9 లెవెల్ ఎండ్ లెస్ హెూలేజ్, 16 క్రాస్ కట్ డిప్ జంక్షన్ లో మైనింగ్ సర్దార్ తో పాటు మరో ఏడుగురు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో బొగ్గును పైకి తీసుక వెళ్తున్న టబ్బుల కు సంబంధించిన లింక్ అకస్మాత్తుగా తెగిపోవడంతో అక్కడ పనిచేస్తున్న వారి మీదికి ఒక్కసారిగా ఆ టబ్బులు దూసుకువచ్చాయి. ఈ ప్రమాదంలో మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి కి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే అతన్ని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా ఇంకా మెరుగైన వైద్య కోసం హైదరాబాద్ లోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రమాద ఘటన జరిగిన సమయంలో అదే ప్రాంతంలో ఉన్న దాదాపు ఏడుగురు కార్మికులు (మిగతా 2లో)

# సిరిసిల్ల కార్మిక వాడల్లో శ్రీరామస్మరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

జగమంత సంబరంలా ...భక్తి పరవశం అంబ రాన్ని తాకేలా అయోధ్య రామాలయ ప్రారంభో త్సవం అంగరంగ వైభవంగా జరగగా,సిరిసిల్ల పట్టణలో రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది. అపురూప మందిరం అయోధ్యలో ఆవిష్కృతమై నేడు రామయ్య కొలువుదీరిన వేల సిరిసిల్ల పట్టణంలో పలు హనుమాన్ దేవాలయాల వద్ద అన్ని వర్గాల ప్రజలు రామనామ స్మరణలతో ఆ రామయ్యను భక్తిశ్రద్ధలతో పూజించారు. 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వేల కోట్ల మంది ప్రత్యక్ష,పరోక్ష వీక్షణల మధ్య అభిజిత్ లగ్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించగా ఆ అపురూప



ఘట్టాన్ని సిరిసిల్ల పట్టణంలోని పలు కూడళ్ళలో, దేవాలయాల్లో ఎల్ఈడి స్క్రీన్ లపై భక్తులు వీక్షించారు .సిరిసిల్ల పట్టణంలోని అన్ని దేవాలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణాలు వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.నేటి ఉద యం నుంచి దేవాలయాల్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది శ్రీ సీతారాముల విగ్రహాలను పురవీధులలో ఊరేగి ంపు నిర్వహించారు.అనంతరం దేవాలయా ల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కళ్యాణాలు నిర్వ హిం చారు. మరోవైపు యజ్ఞాలు హెూమాలు చేపట్టారు. సిరిసిల్ల పట్టణం లోని శాంతినగర్ హనుమాన్ దేవాలయంలో రామోత్సవాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం స్వామివారి శోభయాత్ర నేత్రపర్వంగా నిర్వహించారు. విద్యార్థుల ,మహి ళల కోలాటాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇంకోవైపు సాము హిక దీపోత్సవ కార్యక్రమం అందరిని కనువిందు చేసింది.ఆ దేవ దేవుడికి ఇదే మా హారతి అంటూ దీపాలను వెలిగించి ఇంటిల్లి పాది అక్షింతలను వారి శిరస్సులపై చల్లుకొని పునీతులయ్యారు.

# వైభవంగా సీతారాముల కళ్యాణం

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణం మండప హనుమాన్ దేవాలయం ఆవరణలో సోమవారం శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహిం చారు. ఆలయంలో తెల్లవారు జాము నుండి ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరాముడి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు మాధవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కౌన్సిలర్ బింగి మహేష్, వంగల దివ్య శ్రీనివాస్ నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, కనికరపు రాకేష్, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ జెండాను సోమవారం ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు తమ్ముడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు చురుకుగా ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయాలని కోరారు. కలవచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి, రామగుండం కార్పోరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, యంపిపి ఆరెల్లి దేవక్కకొమురయ్య, యంపీటీసీ కొట్టె సందీప్, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపు, ఉప సర్పంచ్ వేము కనకయ్యలతో పాటు పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెమిని గౌడ్, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి దాసరి మనోజ్, లొంకకేసారం అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ముచ్చ కుర్తి శ్రీనివాస్, గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులు వీరబోయిన రాజమౌళి గౌడ్ మండల ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అయోధ్యలో బాలరాముడు ప్రతిష్ట లో భాగంగా అక్షర స్కూల్ ర్యాలీ

**సూర్య ఎండపల్లి**



మండలంలోని రాజరంపల్లి గ్రామంలో సోమవారం అయోధ్య లో బాలరాముడు ప్రతిష్ట లో భాగంగా అక్షర స్కూల్ ఆధ్వర్యంలో డీజే నినాదాలతో జైశ్రీరామ్ అనే నినాదాలతో విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ టీచర్లు పాల్గొన్నారు.

## ఊరూర రామ నామ స్మరణ.. ఇంటింటా దీపాల పండుగ

**సూర్య, రాయికల్**



అయోధ్యలో బాల రాముడి విగ్రహావిష్కరణ సందర్భంగా ఊరూరా రామనామస్మరణతో మారు మ్రోగి పోగా, సంధ్యాకాల సమయాన దీపాల కాంతులతో పండగ వాతావరణం నెలకొంది. శ్రీ రాఘవుడు నీలిమేఘ శ్యాముడు, ఏకపత్ని వ్రతుడు..సుగుణాల దాముడు,పితృ వాక్య పరిపాలకుడు..రాముని గూర్చి ఇలా చెబుతూ పోతే రామునికి ఎన్నో విశేషణాలు. ఎన్నో ఏళ్లుగా కారణజన్ముడనే అయినా మానవ మాతృడిగా మనలో ఒకడిగా ఈ నేల మీద జీవించినాడు, దశావతారంలో ఎక్కువగా ప్రాచుర్యం పొందింది రాముడి గాదే,అందుకే రాముడు కల్యాణానికి ఆకాశమంత పందిరి వేసి,ఊరంతా పీటలు వేసి ఏటా ఘనంగా జరుపుతారు.రాముడు జీవితంలోని ప్రతి ఘట్టము వేడుక,మనసెరిగిన వాడు మా దేవుడు శ్రీ రాముడు అంటూ కొలిచే జాతి మన హిందూ జాతి. అందుకే శ్రీరాముడికి ప్రతి గ్రామీణ ఆలయాలు కనిపిస్తాయి. రాముడు పుట్టిన అయోధ్యలో రాములోరి గుడిని కొత్తగా నిర్మించిన సందర్భంగా రాయికల్ పట్టణంతో పాటు, మండలం లోని అల్లీపూర్, రామాజీపేట్, ఇటిక్యాల,భూపతిపూర్, దావన్‌పల్లి, బోర్నపల్లి తదితర గ్రామాల్లో ధర్మక్షేత్ర సమితి,సనాతన హిందూ ధర్మ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పురోహితులు అంగడి భువనేశ్వర్, గురులింగ మఠం విక్రమ్, చెరుకు రాజేశ్వర శర్మ,మహేశ్వర శర్మ, సతీష్ శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి, గ్రామస్తుల సహకారంతో అన్నదానం, తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

## అపర భద్రాద్రిలో సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

**సూర్య ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్టను కనులారా చూసేందుకు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. సాయంత్రం సహస్ర దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామ జపంతో మారుమ్రోగింది. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకం కలవకుండా ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్ పటిష్ట భద్రతను కల్పించారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ వెంటనే ప్రారంభించాలి

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరిన సర్పంచ్ గున్నాల అరుణ**

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ను వెంటనే ప్రారంభిం చాలని సర్పంచ్ గున్నాల అరుణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరారు. సోమవారం ఆయనను మర్యాదపూ ర్వకంగా కలిసి గ్రామంలోని సమస్యలను, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిం చారు. గ్రామంలో రైతులు లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, వారానికి రెండుసార్లు విద్యుత్ బ్రేక్ డౌన్ అవుతుందని గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించి అందుబాటులోకి తీసుకువస్తే లో వోల్టేజ్ సమస్య తీరుతుందన్నారు. అలాగే గ్రామాల్లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో రూ.25లక్షల నిధులతో డైనింగ్ హాల్, లివింగ్ రూమ్, లైబ్రరీ రూంల నిర్మాణ పనులు పూర్తయ్యాయని వాటిని ప్రారంభించే విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గున్నాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బేస్‌బాల్ క్రీడాకారులను అభినందించిన చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కోర్బాలో ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు జరుగనున్న 67వ జాతీయస్థాయి పాఠశాలల అండర్ 14 బేస్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు జిల్లాకు చెందిన అక్షయ్‌కార్తీక్, ఎం రఘు లు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి పోటిల్లో అద్వితీయ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. కాగా సోమవారం ఎంపికైన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు చల్ల హరిశంకర్ అభినందించారు. జాతీయస్థాయి పోటిల్లో సత్తా చాటి తెలంగాణ రాష్ట్రానికి, జిల్లాకు పేరుక ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో బేస్‌బాల్ క్రీడకు విశేష ఆదరణ ఉందని, ప్రతి సంవత్సరం చాలా మంది క్రీడాకారులు జాతీయ పోటిల్లో పాల్గొంటున్నారన్నారు. రాబోయే క్రీడా క్యాలండర్‌లో జిల్లా కేంద్రంలో రాష్ట్ర, జాతీయస్థాయి బేస్‌బాల్ పోటిలను నిర్వహించడానికి సన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు. క్రీడాకారులను బేస్‌బాల్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ యూనిష్ పాష, సంఘం భాద్యులు రాంమోహన్, రమేశ్, శ్రీనివాస్, రమేశ్, మహేష్, తిరుపతి, మహేందర్‌లతో పాటు పలువురు అభినందించారు.

### కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డును

# గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడం బాధకరం

(మొదటి పేజి తరువాయి)

స్పందించారు. కరీంనగర్ నగరంలో గత తెలంగాణ ప్రభుత్వం కరీంనగర్ పేరుతో ఎంతో ప్రతిష్టాత్మకంగా అందంగా అన్ని రకాల వసతి సౌకర్యాలతో భవనాన్ని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. నూతనంగా నిర్మాణం చేసి... ప్రారంభం చేసిన గెస్ట్ హౌజ్ భవనం నగరానికి తలమానికంగా మారిందని తెలిపారు. అలాంటి గెస్ట్ హౌజ్ భవనం పై గ్రీనరీ, లైటింగ్‌తో కూడిన కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ పేరుగల బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాంటి కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ పేరుతో ఉన్న భవనం ఎంతో ప్రాచుర్యం పొందిందని తెలిపారు. అలాంటి భవనం పై ఉన్న బోర్డును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తొలగించడం చాలా బాధకరం అన్నారు. గతంలో చాలా పార్టీలకు చెందిన వ్యక్తులు కరీంనగర్ పేరును మార్చాలని చాలా సార్లు ప్రగల్బాలు పలగడం జరిగిందని... ఆ విధంగా ఏమైన కరీంనగర్ పేరును మార్చాలన్న వ్యక్తులు చేశారా...? లేదా ఎవరైన అగంతకులు బోర్డును తొలగిం చారా...? అనే విషయాన్ని జిల్లా యంత్రాంగం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ పేరుతో ఉన్న బోర్డును తిరిగి యూదావిధిగా ఏర్పాటు చేయాల్సిందిగా కరీంనగర్ నగర ప్రజల పక్షాణ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బోర్డును ఏర్పాటు చేయని పక్షంలో కరీంనగర్ నగర ప్రజల పక్షాణ తగు రీతిలో కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డును ఎవరు ఎందుకు తొలగించాల్సి వచ్చిందో జిల్లా యంత్రాంగం ప్రజలకు తెలుపాలని డిమాండ్ చేశారు.

## వక్స్ బోర్డు ఆస్తులను సంరక్షించాలి

(మొదటి పేజి తరువాయి)

లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డిఓలు కె. మహేశ్వర్, రాజు, వక్స్ బోర్డు ఇన్స్పెక్టర్ ఖాజానజీమోద్దిన్, డిప్యూటీ రిజిస్ట్రార్ బి ప్రవీణ్ కుమార్, వక్స్ బోర్డు సహాయ ఇన్స్ పెక్టర్ హర్షద్, అడ్వకెట్ అసద్ అలీ, సభ్యులు మెహ్మద్ అన్సారీ అన్ని మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గోన్నారు.

## జిడికె-2ఏ బొగ్గు గనిలో ప్రమాదం

(మొదటి పేజి తరువాయి)

ఆ టబ్బులు తలగకుండా తప్పించుకున్నారు. ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే టబ్బుల మధ్య ఉండే లింక్ తెగిపోయి గని ప్రమాదం జరగడం సింగరేణి చరిత్రలో ఇదే ప్రథమంగా పలువురు భావిస్తున్నారు. వాస్తవంగా బొగ్గు గనుల్లో వెలికి తీసిన బొగ్గును బయటికి తీసుకువచ్చే టబ్బుల కాల పరిమితి నాలుగు సంవత్సరాలు ఉండగా, కాలం చెల్లిన టబ్బులను కూడా ఇంకా బొగ్గు రవాణాకు వినియోగించడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకున్న సింగరేణి సంస్థ డైరెక్టర్ డైరెక్టర్ ఎన్.వి.కే.శ్రీనివాస్ గనిలోకి వెళ్లి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అధికారులు పూర్తిస్థాయిలో రక్షణ చర్యలకు తిలోదకాలు ఇవ్వడం ద్వారానే ఈ ప్రమాదం జరిగిందంటూ పలు కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు.

# జగిత్యాల ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**- రామనామ జపంతో మారుమోగిన ఆలయాలు - కొండగట్టులో భక్తులకు “అయోధ్య” రామాలయ అక్షింతల వితరణ**

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులరామనామ జపంతో ఆలయాలు మారుమ్రోగాయి. ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి వివిధ హనుమాన్ ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, అహల్య దంపతులు ,రాంచంద్రారెడ్డి,కాంగ్రెస్



నాయకులు గాజంగి నందయ్య, బండ శంకర్, జున్ను రాజేందర్ తదితరులు పాల్గొని పూజలు చేశారు. అయోధ్యలోని రామ జన్మభూమిలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులకు అయోధ్య రామాలయ అక్షింతలను వితరణ చేశారు. శ్రీరామ తీర్థట్రస్ట్ అయోధ్య వారి కరీంనగర్ విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగ్ ప్రముఖ్ ఊట్కూరి రాధాకృష్ణ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు పద్మాకర్ రావుల ఆధ్వర్యంలో అక్షింతలు కొండగట్టుకు తీసుకురాగా అర్చకులు మేళతాలలతో ఆలయ సిబ్బంది స్వాగతం పలికి ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతా సమేత శ్రీరామ, లక్ష్మణ,ఆంజనేయ స్వాముల ఉత్సవ మూర్తులకు ఆలయంలో ప్రధాన అర్చకులు జితేంద్ర ప్రసాద్ అర్చకులు పంచామృతాలతో అభిషేకించి



రామనామ జపంతో అంగరంగవైభవంగా ప్రత్యేకంగా పూజలు చేసి భక్తులకు అక్షింతలను అందజేశారు. విశ్వహిందూ పరిషత్ నాయకులను ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, సామంత రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మణ్, మలేశం, వంగల అమర్, యష్వంత్ రెడ్డి, శ్రీధర్, కొండగట్టు ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు వృత్తినైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి:

**- జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అన్నిస్థాయిలకు చెందిన పోలీసులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమర్ధవంతమైన సేవలందించ వచ్చని జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర రావు అన్నారు. జిల్లా సాయుధ ధళ పోలీసులకు వార్షిక మొబిలైజేషన్ ను జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో జిల్లా అదనపు ఎస్పీ సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఏఆర్ విభాగం యొక్క పాత్ర చాలా కీలకమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పరోక్షంగా, ప్రత్యక్షంగా ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు ఎంతగానో కృషి చేస్తున్నారని తెలియజేశారు. జిల్లాలో వివిధ రకాల విధులను నిర్వర్తిస్తూ, సంవత్సరంలో ఒకసారి అందరూ కలిసి అట్టి విదులలో తమ అనుభవాలను పంచుకుంటూ క్రమశిక్షణతో ముందుకెళ్లడానికి ఈ మొబలైజేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వార్షిక మొబిలైజేషన్ ను ప్రతి సంవత్సరం కు ఒకసారి జిల్లా సాయుధ దళ పోలీసులకు నిర్వహిచడం జరుగుతుందని. ఈ యొక్క వార్షిక మొబిలైజేషన్ లో వారి యొక్క విధుల గురించి రెండు వారాల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందులో శరీర ధారుద్యం, చురుకుదనం ఉండుటకు, నేటి సమాజంలో జరుగుతున్న అనేక రకాల నేరాలను నియంత్రించడానికి, విధులలో అప్రమత్తతకై ఆయుధాల పరిజ్ఞానము, పెరేడ్ శిక్షణ, యోగ, వ్యాయామం, ఫైరింగ్ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మొబిలైజేషన్ సరైన విధంగా ఉపయోగించుకొవాలి అని సిబ్బందికి సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావ్,జానీమియా, వేణు, సాయుధ ధళ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యూసుఫ్ నగర్, వెంకటాపూర్‌లో అంత రామమయం

**సూర్య కోరుట్ల రూరల్**

రామజన్మభూమి అయిన అయోధ్యలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉత్సవాన్ని పురస్కరించుకొని మండల ంలోని యూసుఫ్ నగర్, వెంకటాపూర్ గ్రామంలోని స్థానిక రామాలయము, కోరుట్ల ఎంపీపీ తోట గంగాధర్ దంపతులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు, యూసుఫ్ నగర్ శివాలయం లో తుకారాం గౌడ్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి శ్రీ రాముని శోభా యాత్ర ప్రధాన కూడళ్లలో నిర్వహించారు మహి ళలు మంగళహారతులతో స్వాగతించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంంచ్ తుకారాం గౌడ్ ఎంపిటిసి ప్రియాంక వార్డు సభ్యులు భూమయ్య ఆర్ఎస్ఎస్ నాయకులు రాజమల్లయ్య దేవేందర్ ఆనంద్ ఆలయ అర్చకులు ప్రణయ్ పంతులు రాజేందర్ లక్ష్మినారాయణ తుక్కయ్య శ్రీనివాస్ భుమనందం నరేందర్ రుత్త నర్సయ్య సార్ అంతన్న మదు దివాకర్ సాయి నారాయణ స్వామి ఇంద్ర చిరక్ అన్వేష్ రాజేష్ రాజశేఖర్ గ్రామ పెద్దలు లతో మహిళలు పాల్గొన్నారు.



## కోరుట్లలో మారుమ్రోగిన రామ నామస్మరణ

**సూర్య, కోరుట్ల టౌన్**



అయోధ్యలో అత్యంత ప్రతిష్టాత్మకంగా బాల రాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా సోమవారం పట్టణంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,భజనలు చేసారు. శ్రీ నారాయణ పాఠశాల విద్యార్థుల సీతారాములు, లక్ష్మణ,ఆంజనేయ స్వామి, లవకుశ వేషధారణ చూపురులను ఆకట్టుకున్నాయి. రామ నామస్మరణతో విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జై హనుమాన్ దీక్ష సేవ సమితి వారి ఆధ్వర్యంలో గజమాలను ఊరేగింపుగా రామాలయానికి తీసుకవెళ్లారు. అనంతరం భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సురభి నవీన్, జై హనుమాన్ దీక్ష సేవ సమితి అధ్యక్షులు గజం శంకర్,మిట్టపెల్లి గణేష్, ఆదిపెల్లి మహేష్ గౌడ్,నారాయణ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ కరస్పాండెంట్ పిన్నంశెట్టి జ్యోతిర్మయి,ఉపాధ్యాయులు గగన్, న్యాయమూర్తి, శరణ్య, ప్రేమలత, రవళి, అనిత, లావణ్య, సాయిలత, శుభశ్రీ, సాహితి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీతా రాముల విగ్రహ ప్రతిమల శోభాయాత్ర

**సూర్య మేడిపల్లి**



అయోధ్య లో భాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం రోజు శ్రీ సీతా రాముల విగ్రహ ప్రతిమలను శోభాయాత్ర ఊరేగింపులో వీధి వీధి లో శ్రీ సీతా రామ చంద్ర మూర్తుల దర్శనం కావించారు. జై శ్రీ రామ్ నినాదాలతో ప్రతి వీధి పులకించింది. ఈ సందర్భంగా కొండపై కొలువైన శ్రీ సీతా రాముల సమేత విగ్రహ మూర్తులను గ్రామ ప్రజలు భక్తి శ్రద్ధలతో దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొని స్వామివారి ప్రసాదం ఆరగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ద్యావనపెల్లి అభిలాష్,ఎంపీటీసీ మ్యాకల రాజు,జగిత్యాల జిల్లా జెడ్ పి వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు,ఉప సర్పంచ్ విజయ,వార్డు మెంబర్లు,దేవాల కమిటీ సభ్యులు ముస్కెం జలంధర్,నీలం గంగాధర్, ఎదులాపురం దుబ్బ రాజం,మేడిపల్లి తిరుమల్ మేన్నేని తిరుమల్ రావు, గుండెటి గంగాధర,అనుమల్ల విలాస్,చంద రమేష్,చెరుకూరి శ్రీనివాస్,శ్రీగాదే రత్నాకర్ చారి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ధర్మారం గ్రామంలో సీత రాముల వారికి ప్రత్యేక పూజలు

**సూర్య కోరుట్ల రూరల్**

ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్య నగరంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సోమవారం శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టా పురస్కరించుకొని జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో రామా లయ మందిరంలో సీత రాములకు ఉదయం నుండి ప్రత్యేక పూజలు, రామ భజనలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామా లయ కమిటీ సభ్యులు ధోనే రంజిత్ రెడ్డి, శీను, సాగర్ గణేష్, బాలు వినోద్ల తో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**- ప్రజావాణిలో 11 దరఖాస్తులు - అదనపు కలెక్టర్ బిఎస్ లత.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజల సమస్యలు పరిశీలించి పరిష్కరించడానికి ప్రజా వాణీ కార్యక్రమం ఏర్పాటుచేయ బడిందని అదనపు కలెక్టర్ బి.ఎస్.లత అన్నారు. సోమవారం రోజున IDOC లోని సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి, వాటిని పరిశీలించి పరిష్కరించడానికి సంభందిత శాఖల అధికారులకు అందజేశారు. భూ సంబంధం, వ్యకిగత సమస్యలపై అర్జీలు రావడం జరిగాయని, ఈ ప్రజావాణి లో 11 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, ఆర్డీఓ లు నరసింహ మూర్తి, రాజేశ్వర్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్, జడ్పీ సీఈఓ రఘువరన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు లో జీ పీ డి పి గ్రామసభ నిర్వహణ

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీలో జిడిపిడి గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ 2024-2025 కు సంబంధించిన గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్( జి పి డి పి ) గ్రామ అభివృద్ధి పనుల కొరకై సమాచారాన్ని సేకరించి అభివృద్ధి చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వన తడుపుల అంజయ్య, మండల విద్యాధికారి నరేష్ లతో అధికారులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారామచంద్ర స్వామి కి గజమాల సమర్పణ

**సూర్య -కోరుట్ల**



అయోధ్యలో భవ్యమైన దివ్య రామ మందిరం ప్రారంభంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కోరుట్ల పట్టణంలో జైహనుమాన్ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అయిలాపూర్ రోడ్డు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుండి సాయిరాంపుర కాలనీ శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం వరకు గజమాలను ఊరేగింపుగా తీసుకెళ్ళి సీతారామాలయంలో రాముల వారికి ఘనంగా గజమాల సమర్పణ చేసారు. రామ భజన చేస్తూ భక్తుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జైహనుమాన్ దీక్ష సేవా సమితి సభ్యులు గజం శంకర్,బెజ్జారపు రంజిత్, శ్రీపాద శ్రీకాంత్,పెద్ది అనిల్,బాలె మహేష్, ఇందూరి విజయ్, కళ్యాణాచార్యులు, చక్రపాణి పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో కాంగ్రెస్ శ్రేణుల నిరసన

**సూర్య, మెట్ పల్లి**



అస్సాం లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై దాడి ని నిరసిస్తూ పట్టణంలోని శాస్త్రి చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ఆందోళన కు దిగాయి. అస్సాంలో రాహుల్ గాంధీ గారు భారత్ జోడోయాత్ర చేస్తున్న దానిపై దాడి జరగడాన్ని ఖండిస్తూ కొవ్వొత్తులతో శాంతియుతంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ మండల నాయకులతో నిరసన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్,మండల అధ్యక్షుడు తిప్పి రెడ్డి అంజిరెడ్డి, కౌన్సిలర్ యమ రాజయ్య, మర్రి సహదేవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి రాంప్రసాద్, లక్ష్మణ్ మార్గం గంగాధర్, ఎండి షాకీర్, చర్ల పెల్లి రాజేశ్వర్ గౌడ్, కుందన్, రమేష్, షేక్ మొహమ్మద్, పిప్పర రాజేష్ పలువురు కాంగ్రెస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# నాడు బాబ్రీ మసీదు విధ్వంసంలో తండ్రి.

## - నేడు రామ మందిర నిర్మాణంలో తనయుల చేయూత. - పెద్దపల్లి వాసులకు దక్కిన అరుదైన గౌరవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





నాడు బాబ్రీ మసీద్ కూల్చివేతలో తండ్రి ముఖ్య పాత్ర పోషించగా, నేడు రామ మందిరం నిర్మాణానికి తనయులు చేయూతనందించి అభినందనలు పొందుతున్నారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లికి చెందిన జంగా చక్రధర్ రెడ్డి 1992 డిసెంబర్ 6న అయోధ్యలో బాబ్రీ మసీద్ కూల్చివేత విద్వంతంలో పాల్గొనగా నేడు ఆయన కుమారుడు జంగా అభిరామి రెడ్డి, చిన్నారులు జంగ సాయి స్నేహితుడి వారు దాచుకున్న డబ్బులను రామమందిర నిర్మాణానికి విరాళం గా అందించి పలువురితో అభినందనలు పొందుతున్నారు. అయోధ్యలో వివాదాస్పద బాబ్రీ మసీద్ కూల్చివేతలో 1992 డిసెంబర్ 6న జంగ చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు 1990 లో ఉత్తరప్రదేశ్ లో మలయాళం సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అయోధ్యలో కర సేవకు బయలుదేరిన కర సేవకులను మలయాళం సింగ్ ప్రభుత్వం ముందస్తుగా రైలులో ఉత్తరప్రదేశ్ చేరుకోగానే కర సేవకులను అరెస్టు చేసి జైలులో పెట్టి అయోధ్యకు వెళ్లకుండా అడ్డుకున్నారు. అట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని 1992 నవంబర్ 23 న కొంతమంది రామ్ భక్తులను కర సేవకులను ముందస్తుగా ప్రయాణికుల వారిగా ఎవరికి అనుమానం రాకుండా అయోధ్యకు కొన్ని రోజుల ముందే పంపించారు. అయోధ్యకు ముందస్తుగా వెళ్లిన వాళ్లలో పెద్దపల్లి పట్టణానికి చెందిన జంగచక్రధర్ రెడ్డి ఉన్నారు. 1992లో బిజెపి ప్రభుత్వం కళ్యాణ్ సింగ్ ముఖ్యమంత్రిగా ఉన్నా సమయంలో అయోధ్యకు బయలుదేరిన కర సేవకులను ఎక్కడ ఆపలేదు. 1992 డిసెంబర్ 6 వరకు అయోధ్యలోనే ఉండి బాబ్రీ మసీదు విధ్వంసంలో పెద్దపల్లి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జంగా చక్రధర్ రెడ్డి పాల్గొన్నారు.ఆ తరువాత 2023 లో అయోధ్యలో గుడి నిర్మాణంలో భాగంగా చక్రధర్ రెడ్డి కుమారుడైన జంగా అభిరామిరెడ్డి, జంగ సాయి స్నేహిత్ రెడ్డి లు వారు దాచుకున్న డబ్బులను సేవ భావంతో రాముని పై అభిమానంతో అయోధ్య గుడి నిర్మాణం కోసం విరాళంగా భక్తి భావాన్ని చాటుకున్నారు. అయోధ్య రామయ్య ఆలయ నిర్మాణంలో ఒక హిందువుగా తన కుటుంబం భాగస్వాములు కావడంతో జంగ చక్రధర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాడు తండ్రి, నేడు తనయులు రామ మందిర నిర్మాణం కోసం భక్తి భావాన్ని చాటి, విరాళాలు అందించి, తమ వంతు సహాయ సహకారాలు అందించిన జంగా చక్రధర్ రెడ్డి కుటుంబాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## సింగరేణి సంస్థలో నిబంధనతో, క్రమశిక్షణ తో పని చేయాలి

**-సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్**



**సూర్య, సెంటినరీ కాలనీ 02 :** సింగరేణి సంస్థలో నిబంధనతో, క్రమశిక్షణ తో పనిచేయాలని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ అన్నారు. భూపాలపల్లి లోని సింగరేణి గిరిజన సంక్షేమ సంఘం(రి.నెం.330/2 021) కార్యాలయాన్ని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ (ఆపరేషన్స్, పా) ఎన్.వి.కె.శ్రీనివాస్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతు భూపాలపల్లి ఏరియా లో ఉన్నటువంటి గిరిజన కార్మిక సోదరులు నిబంధనతో, క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి నిర్దేశించినటువంటి లక్ష్యాలను సాధించాలని, అదే విధంగా అందరూ భేదభావం లేకుండా కలిసి కట్టుగా పనిచేయాలని అన్నారు.భవిష్యత్తులో కూడా అందరి మధ్యలో ఎటువంటి పొరపొచ్చాలు లేకుండా ఏకతాటి మీద ఉండి వారికి రావలసినటువంటి హక్కులను అడిగి యాజమాన్యంతో చేయించుకోవాలని అన్నారు. అలాగే మంచి ఆఫీసును ఏర్పాటు చేసుకున్న గిరిజన ఉద్యోగుల సంఘం సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతే కాకుండా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గోళ్ళ రమేష్ ని ఉద్దేశించి మాట్లాడుతూ అసోసియేషన్ లో రెండు గ్రూపులు ఉండడం మంచిది కాదని, అందరూ కలిసి ఉండాలని, నువ్వే ఆ సంఘాన్ని లీడ్ చేయొచ్చు కదా రమేష్ అని సలహా ఇచ్చారు. దానికి ప్రతిగా అధ్యక్షులు బానోత్ కర్ణ తప్పకుండా మీరు ఇచ్చిన సూచనను పాటిస్తామని సిఅండ్ఎండి కి తెలిపారు. అంతే కాకుండా ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి పిలిచిన వెంటనే వచ్చినందుకు సిఅండ్ఎండి కి అసోసియేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం బళ్ళారి శ్రీనివాస్ రావు, సెంట్రల్ గౌరవ అధ్యక్షులు గోళ్ళ రమేష్, సెంట్రల్ అధ్యక్షులు భానోత్ కర్ణ, భూపాలపల్లి శాఖ అధ్యక్షుడు భూక్య గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగ పరుచుకోవాలి

**సూర్య మంథని రూరల్**



ప్రభుత్వ కళాశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంథని బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం అన్నారు. సోమవారం మండలంలోని అరెంద జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో సమావేశం అయ్యారు. అందుబాటులో ఉన్న తమ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్లో చేరితే చదువుతో పాటు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఉచిత విద్యతో పాటు ఉపకార వేతనాలు, అకాడమీ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. వేల రూపాయలతో కార్పొరేట్ కళాశాల్లో చేరితే చేకూరే ప్రయోజనం శూన్యం అన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న తమ కళాశాలలో చేరి బంగారు భవష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నరు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి హరిప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అధ్యాపకులు రావుల తిరుమల్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, మానస పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలపై కలెక్టర్ సమీక్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. గణతంత్ర దినోత్సవం నాడు వివిధ శాఖల ద్వారా ఆకర్షణీయమైన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించాలని నిర్ణయించామని, ఇందుకు అనుగుణంగా ప్రతి కార్యాలయం నుంచి ప్రతిపాదనలు జనవరి 24 లోగా సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థినీ, విద్యార్థులతో పెద్ద బృందాలతో నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారినీ అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం జిల్లాలోని విఐపిలందరికీ తప్పనిసరిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆహ్వానం పత్రిక అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి వివరిస్తూ కలెక్టర్ సందేశాన్ని క్లుప్తంగా తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో సి.హెచ్. మధుమోహన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు వ్యాపారాల్లో రాణించాలి...

**- కాంగ్రెస్ నేత దుద్దిల్ల శీను బాబు.**

**సూర్య మంథని**



నిరుద్యోగులు ఉద్యోగాలను ఆశించకుండా వ్యాపార రంగాల్లో రాణించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు కాంగ్రెస్ నేత శీను బాబు అన్నారు. మంథనిలో సోమవారం కమాన్ పూర్ సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్, కామెర శంకర్ ఆధ్వర్యంలో తాజ్ అండ్ ఫ్రెండ్స్ టెంట్ హౌస్ డెకరేషన్ క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యాపార రంగాల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మంథని ముత్తారం మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు వైనాల రాజు ఐలి ప్రసాద్ దొడ్డ బాలాజీ తోపాటు మంథని రామగిరి ఎంపీపీలు కొండ శంకర్ ఆ రెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి చొప్పది సదానందం ముత్తారం మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా నాయకులు ఆరెల్లి కిరణ్ గౌడ్ ప్రసాద్ రాజు వీరవెన లింగయ్య మంథని సత్యం బుర్ర సత్యం బిల్లా కృష్ణ పాల్గొన్నారు.

## తెలంగాణా మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రాధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల నందు 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో 100 సీట్ల కొరకు 7,8,9,10వ తరగతులలో మిగిలున్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనది. విద్యార్థిని, విద్యార్థులు ప్రవేశం కొరకు ఆన్లైన్ వెబ్ సైట్ https://telanganams.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చివరి తేది: ఫిబ్రవరి 22.2024 వరకు దరఖాస్తు చేసుకోవాలి. ప్రవేశ పరీక్ష తేది: ఏప్రిల్ 7.2024 రోజున ఉంటుందని తెలిపారు.




## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



అయోధ్య లో బాల రాముని విగ్రహం ప్రానః ప్రతిష్ట సందర్భంగా గ్రామ గ్రామాన రామ నామం మారు మ్రోగింది. గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతా రాముల విగ్రహాలు ఉంచి అభిషేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యం, ఎంపీటీసీ సాయి క్రిష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అరెంద జడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో చెకుముకి ప్రతిభా పాటవ పరీక్ష

**సూర్య మంథని**



మంథని మండలంలోని అరెంద గ్రామంలోని జడ్ పీ హెచ్ ఎస్ పాఠశాలలో సోమవారం చెకుముకి ప్రతిభా పాటవ పరీక్షలను నోడల్ అధికారి హరిప్రసాద్ ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల స్థాయిలో ఎన్నికైన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## వైద్య పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మంథని, సుల్తానాబాద్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 4 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ , 1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్ )పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయుటకు జనవరి 29న వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. రమాకాంత్ సోమవార%శీ% తెలిపారు.అర్హులైన వైద్యులు జనవరి 29న మధ్యాహ్నం 3 గంటల నుండి పెద్దపల్లి జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.గైనకాలజిస్ట్, మత్తు వైద్య నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఈ పోస్టుల కాలపరిమితి 31 మార్చి, 2024 వరకు ఉంటుందని ఆయన తెలిపారు. ఆసక్తి గల వైద్యులు జనవరి 29న జరిగే ఇంటర్వ్యూకి ఒరిజినల్ సర్టిఫికెట్ తో హాజరుకావాలని, మరిన్ని పూర్తి వివరాలకు 9492457809 ఫోన్ నంబర్ లో సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తెలిపారు.

## గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అయోధ్యలో శ్రీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో నీ ఆలయాల్లో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి రామనామ స్తోత్రాలు జపించి రామనామ స్మరణతో తన్మయం చెందారు. ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాముల వారి కీర్తనలు, ప్రత్యేక భజనలు, మహిళల కోలాటం ఆటపాటలతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు ప్రతి ఇంటిలో దీపాలను వెలిగించి అయోధ్య రాముల వారి అక్షింతలను చల్లుకొని ఆశీర్వాదం పొందారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ బండ రవీందర్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు ,మహిళలు ఎమ్మెల్యే విజయ రమణారావును పూలమాలలు శాలువాలతో సత్కరించారు.



# అంతర్ జిల్లా నేరస్థునిపై పీడీ యాక్ట్ నమోదు

**-నిందుతున్నీ చర్లపల్లి జైలు కి తరలించిన ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శశిధర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ నేరాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్న అంతర్ జిల్లా నేరగాడు కటుకోజ్వల రమేష్ చారి అలియాస్ రమేష్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు పిడి అక్ట్ నమోదు చేశారు. ఈ మేరకు నిందితుడిని సోమవారం అదుపులోకి తీసుకొని చర్లపల్లి జైలుకు తరలించినట్టు ఎల్లారెడ్డిపేట సిఐ శశిధర్ రెడ్డి వెల్లడించారు. పెద్దపెల్లి జిల్లా,ధర్మారం మండలం, మల్లాపూర్ గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి గతంలో ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలో నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగులు ఇప్పిస్తానని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు నిందితునిపై 8 కేసులు కూడా




పోలీసులు నమోదు చేశారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో లో పిడి యాక్టు కూడా విధించబడి చర్లపల్లి జైలులో జైలు జీవితం గడిపాడు. పోలీసులు అమలు చేసిన పిడి యాక్ట్ కేసును విచారించిన అడ్వైజరీ బోర్డు కమిటీ ఒక సంవత్సరం కాలం పాటుగా నిర్బంధ శిక్ష జైలు శిక్ష విధించారు. జైలు నుండి విడుదలై వచ్చిన రమేష్ చారి సిరిసిల్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ తక్కువ ధరకు బంగారం,ఎలక్ట్రానిక్ వస్తువులు సరఫరా చేస్తానని అమాయక ప్రజలను నమ్మించి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడడంతో సిరిసిల్ల జిల్లాలో 12 కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని సీఐ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో అమాయక ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడుతున్నడనే ఉద్దేశ్యంతో రమేష్ చారి పై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పి.డి యాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు ఇవ్వగా,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మరోసారి ఎల్లారెడ్డిపేట్ సి.ఐ శశిధర్ రెడ్డి రమేష్ చారికి పిడి యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు అందజేసి సోమవారం చర్లపల్లి జైలుకు తరలించారు.

## బొడిగ శోభ ను పరమర్శించిన వైస్ ఎంపీపీ రమేష్...

**సూర్య శంకరపట్నం**



విద్యార్థి దశ నుండే బొడిగె గాలన్న ఉద్యమ సేవలు ప్రజల గుండెల్లో నేటికీ చీరస్మయనియంగా ఉన్నా యని శంకరపట్నం మండలం పరిషత్ ఉపాధ్యక్షులు పులికోట రమేష్ కొనియాడారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమకారురాలు బొడిగె శోభక్క భర్త బొడిగె గాలన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం శంకరపట్నం మండలం ప్రజా ప్రతినిధులు గాలన్నా స్వగ్రామమైన సైదాపూర్ మండలం వెంకటేశ్వర పల్లెకు చేరుకొని మాజీ ఎమ్మెల్యే శోభక్కను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి గాలన్న చిత్రపటం వద్ద ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ రమేష్ మాట్లాడుతూ గాలి అన్న ఉద్యమ దశ నుండి విద్యార్థులకు అండగా ఉండి, పీడిత ప్రజల ఎనలేని సేవలు చేశారని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో శోభక్క గాలన్న దంపతులు ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తెలంగాణ ప్రజలను చైతన్యపరిచారని ,గాలన్న సేవలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని గాలన్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాచాపూర్ సర్పంచ్ కోండ్ర రాజయ్య, కల్వల సర్పంచ్ దాసా రపు భద్రయ్య, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చౌద మల్ల వీరస్వామి, సీనియర్ పాత్రికేయుడు గాజుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముడు ప్రపంచ మానవాళికే ఆదర్శనీయుడు

**- బిజెపి సీనియర్ నాయకులు పొల్సాని సుగుణాకర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని సోమవారం కరీంనగర్ లోని ప్రశాంత్ నగర్ కాలనీలో గల ప్రసన్నాంజనేయ దేవస్థానం ఆవరణలో బిజెపి సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు ఎల్ఈడి స్క్రీన్ పై భక్తి భావనతో వీక్షించారు. ఈ సందర్భంగా వారు భజనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానంతరం పోల్సాని సుగుణాకర్ రావు ప్రసంగిస్తూ శ్రీరాముడు హిందువులకు మాత్రమే ఆదర్శనీయుడు కాదని ప్రపంచ మానవాళికే ఆదర్శనీయుడు అని కొనియాడారు. పితృవాక్య పాలన, ప్రజా సంక్షేమ పాలన, ఆదర్శమైన జీవన విధానం, ఒకే మాట ఒకే బాణం లాంటి అనేక ప్రత్యేకతలు శ్రీరాముని సొంతమని కొనియాడారు. అలాంటి శ్రీ రాముడు పుట్టిన స్థలంలో భవ్య రామమందిరం నిర్మాణం సమస్త మానవాళికి ప్రేరణదాయకం అని కొనియాడారు. కార్యక్రమం అనంతరం వందలాది భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు మురళీధర్ ఆచార్యులు శర్మ, కన్నబోయిన ఓదెలు, గంప జగన్, దుర్గం మారుతి, తాడూరి బ్రహ్మం, కామారపు నరహరి,మొలుగురి కిషోర్, కూరగాయల తిరుపతి, మిర్యాల్కర్ ఆనంద్, నడిగోట్టు కుమార్, నగునూరి లక్ష్మణ్, బాసం కుమార్, వందలాది భక్తులు పాల్గొన్నారు.

## కెనడా (టొరంటొ)లో శ్రీరామ అక్షింతలు పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అయోధ్యలోని బాల రాముడి ప్రాణ ప్రతిష్ట వేడుక భారతదేశ ప్రజలనే కాదు ప్రపంచ దేశాలలోని తెలుగు వారిని సైతం మంత్రముగ్ధులను చేస్తూ బాల రాముడు విశేషంగా ఆకట్టుకున్నాడు, భక్తితో పులకించి పోతున్నాడు,విశేష పూజలు నిర్వహిస్తున్నారు, తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలను ఆధ్యాత్మిక సుగుణాలను ఆటుకున్నారు, శ్రీరామ ప్రాణ ప్రతిష్ట వేడుక సందర్భంగా సోమవారం కెనడాలోని టొరంటాలో కరీంనగర్ చెందిన మెతుకు మనోజ్ కుమార్ ఆయన సతీమణి లలితా శ్వేత కెనడా టొరెంటా లోని తెలుగు కుటుంబ సభ్యులకు శ్రీరామ అక్షింతలు పంపిణీ చేస్తూ భక్తి భావాన్ని చాటుకున్నారు,శ్రీరామ ప్రాణ ప్రతిష్టపన కార్యక్రమాన్ని టీవీలో వీక్షిస్తూ భజనలు, శ్రీరామ కీర్తనలను చేశారు,తెలుగువారి సాంస్కృతి సాంప్రదా యాలను ఇనుమటింప చేయడానికి 'కెనడా తెలుగు వేదిక' అనే సంస్థను స్థాపించి సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానిక ఆదర్శనగర్ శ్రీ రాజరాజేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు మెతుకు కనకయ్య-జయలక్ష్మి దంపతులు మాట్లాడుతూ తమ కుమారుడు మనోజ్ కుమార్ కెనడా టొరెంటాలో అక్కడ భక్తులకు శ్రీరామ అక్షింతలు ప్రాణ ప్రతిష్టపన వేడుక సందర్భంగా పంపిణీ చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు,

## లయన్స్ క్లబ్ కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన గోస్కుల రవి, క్లబ్ కార్యవర్గానికి సోమవారం వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కౌన్సిలర్ మారం కుమార్, కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ ,నాయకులు రాజిరెడ్డి ,వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## అప్పారావుపేటలో లే అవుట్ హద్దు రాళ్ళను తొలగించిన అధికారులు

**- లే అవుట్లకు అనుమతులు తప్పనిసరి డిఎల్ పివో శంకర్**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని అప్పారావుపేట గ్రామ%శీ% లోని చెప్యాల ఎక్స్ రోడ్డు నుండి దొంగలమర్రి కి వెళ్ళేదారిలో సర్వే నంబర్ 397/%జు% లో కొందరు అనుమతి లేకుండా లే అవుట్లు వేసి ప్లాట్లు గా విక్రయిస్తున్నారు అని తెలుసుకున్నా అదికారులు అక్కడికి వెళ్ళి విచారణ చేపట్టారు. గత కొన్ని రోజుల క్రితమే ఈ లే అవుట్ కు ఎలాంటి అనుమతి లేవని హద్దు రాళ్ళను తొలగించామని అయినా కూడా మళ్ళీ ఈ విధంగా హద్దు రాళ్ళను పాతారు అని సమాచారం రావడంతో సోమవారం రోజు మళ్ళీ రెండవ సారి హద్దు రాళ్ళను గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో అధికారులు తొలగించారు. ఈ కార్యక్రమం లో డిఎల్ పివో శంకర్, ఎంపివో ప్రవీణ్, అప్పారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి స్రవంతి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. పూర్తి అనుమతులు ఉంటేనే ప్లాట్లు కొనండి లేకపోతే కొనవద్దు డిఎల్ పివో శంకర్లి ఈ సంధర్భంగా సూర్య పత్రిక తో డిఎల్ పివో శంకర్ మాట్లాడుతూ లే అవుట్లు పెట్టే వాళ్లు ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి అని కోరారు. లేకపోతే చట్టరీత్య చర్యలు తీసుకోనబడును అని చెప్పారు. ప్లాట్లు కొనాలనుకునే వారు కూడా ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో అనుమతులు ఉన్నాయా లేవా అని చూసుకోవాలని, అనుమతులు లేకుండా ప్లాట్లు కొనవద్దు అని సూచించారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని చీకురాయి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పూర్తయిన పనులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. నిధులు సీబీఎఫ్ 5 లక్షలు, ఎస్డీఎఫ్ 10 లక్షలు, ఉపాది హామీ పథకం నుండి19 లక్షలు, జడ్పీ నిధులు 15 లక్షలు, సిడిపి10లక్షలు, జడ్పీ పి ఎస్ ఎం జి 7 లక్షలు సుమారు 66 లక్షల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామ్మూర్తి, సర్పంచ్ లు త్రివేణి, రమేష్, మల్లేశం, మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బడా పహాడ్ దర్గా ప్రసాదం అందజేసిన హుస్సేన్

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు సోమవారం రోజు బోయినపల్లి కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హుస్సేన్ బడా పహాడ్ దర్గా సందర్శించి ప్రసాదం ,ఫోటో ఫ్రేమ్ అందజేశాడు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సందర్భంలో చొప్పదండి ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం విజయం సాధించాలని హుస్సేన్ మొక్కుకున్న సందర్భంగా మేడిపల్లి విజయం సాధించడంతో దర్గా వద్ద మొక్కులు తీర్చుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి బాబు, ఏం డి షాబుద్దీన్ తదితరులు ఉన్నారు.

# ఇంట్లో ఉన్న మహిళను వేధించాడు...

**- అడ్డు వచ్చిన మహిళను కారులో ఉండి ఈడ్చుకు వెళ్ళాడు - తీవ్రంగా గాయపడ్డ మహిళ - మైదంబండ గ్రామంలో విషాద ఘటన**

**సూర్య ముత్తారం**

ఇంట్లో ఉన్న మహిళను వేధించాడు... గొడువ వద్దని అడ్డుగా వచ్చిన మహిళను కారులో ఉండి ఈడ్చుకు వెళ్ళాడు ఓ ఘనుడు... దీంతో తీవ్రంగా గాయపడ్డ మహిళ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ దావఖానలో చికిత్స పొందుతుంది. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన పాసుకంటి సౌజన్య మధ్యాహ్నం రెండు గంటల సమయంలో తన ఏడు నెలల బాబుతో ఇంటి వద్ద ఉండగా పక్కింట్లో ఉన్న ఎర్రం సురేష్ 28 సౌజన్య ఇంటికి వచ్చి అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, ఆమెను భయభ్రాంతులకు గురిచేస్తుండగా, వారి ఇంటి పక్కనే ఉన్న బియ్యని స్వామి అతని భార్య నవలోక గొడవ జరుగుతుండగా అక్కడికి వచ్చారు. ఏంటి గొడవ అని స్వామి సురేష్ ను మందలించగా, స్వామి భార్య కూడా ఇంట్లో లేని సమయంలో ఇలా వచ్చి గొడవ చేయడం సమంజసం కాదని తెలుపుతుండగానే కారులో ఉన్న మరో వ్యక్తి రేగుల గట్టయ్య కారు స్టార్ట్ చేయగా కారెక్కి కూర్చున్న సురేష్ ఆమె రెండు చేతులు పట్టుకుని ఈడ్చుకుంటూ వెళ్లారు. అది ఊహించని వారు ఆ కారు వెంట పరిగెత్తగా 100 మీటర్ల దూరం వరకు ఈడ్చుకు వెళ్లి వదిలేశారు. దీంతో అవలోకకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే భర్త గ్రామస్తులు నవలోకను కరీంనగర్ లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై నవలోక భర్త స్వామీ, సౌజన్య ముత్తారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు. గ్రామంలో ఒంటరిగా ఉన్న మహిళపై దౌర్జన్యంగా దాడి చేసి తప్పించుకొని





పారిపోయిన గట్టయ్య, సురేష్ లను వెంటనే శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**గ్రామ సమీపంలోని సర్వారంలో కారు దగ్ధం**

మైదంబండ గ్రామంలో సౌజన్యను వేధించి నవలోక ను కారులో ఈడ్చుకుంటూ వెళ్లి కారులో పారిపోతున్న గట్టయ్య, సురేష్ లు గ్రామ సమీపంలోని సర్వారం గ్రామంలో కారు అదుపుతప్పి సైడ్ డ్రైన్ లో పడింది. దీంతో ఆ కారును అక్కడే వదిలేసి వారిద్దరూ పారిపోయారు. కానీ తెల్లారి చూసేసరికి కారు పూర్తిగా దగ్ధమై ఉందని గ్రామస్తులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని ఎస్ఐ మధుసూదన్ రావు దర్యాప్తు చేస్తున్నాము. ఇప్పటివరకు కారుకు సంబంధించిన ఎవరు కూడా ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ తెలిపారు.

# సిరిసిల్లకే గర్వకారణం నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్

**- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

చేనేత కళలో అద్భుతాలు సృష్టిస్తూ సిరిసిల్ల పట్టణానికి చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ గర్వకారణంగా నిలుస్తున్నాడని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. అయోధ్యలో రామ మందిరం పునర్నిర్మాణంతో పాటు బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని బంగారు చీర నేసిన చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ ను మునిసిపల్ పాలకవర్గం తరఫున సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ బాల రాముని ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న ఈరోజు భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అన్నారు. భారత జాతి 500 సంవత్సరాల కల నెరవేరబోతున్న సందర్భాన్ని పురస్కరించుకొని భారతదేశమంతటా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పేలా సంబరాలు నిర్వహించుకుంటున్నారన్నారు. ఇంతటి గొప్ప మహోత్సవంలో సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారుడు వెల్ది హరప్రసాద్ సీతమ్మ కోసం ఎంతో కళాత్మకంగా



శ్రీరామ నామంతో, శ్రీరాముని పట్టాభిషేకం, రామాయణంలోని వివిధ ఘట్టాలను, అయోధ్య శ్రీ రామ మందిరాన్ని పొందుపరుస్తూ బంగారు చీరను నేసి సీతారాములకు కానుకగా ఇస్తూ తన రామభక్తిని చాటుకున్నారని అన్నారు. గతంలో %+%20 సదస్సు లోగోను, అగ్గిపెట్టెలో, సూదిలో ఇమిడే చీరలను, ప్రముఖుల ముఖచిత్రాలతో కలిగిన వస్త్రాలను ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్ది చేనేత రంగంలో తనదైన ప్రతిభతో ముందుకు దూసుకు వెళ్తూ అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు సాధించి, ఎంతోమంది చేనేత కళాకారులకు వెల్ది హరి ప్రసాద్ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. బంగారం,వెండి తో చీరను నెసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ద్వారా అయోధ్య రామ మందిరం లోని సీతమ్మ తల్లికి పంపించడం నిజంగా వెల్ది హరిప్రసాద్ దంపతుల పూర్వజన్మ పుణ్యమని అన్నారు. చీరను అందించే క్రమంలో ఈ చీరను చూసే అదృష్టం కలగడం, గొప్ప కళాకారుడైన వెల్ది హరిప్రసాద్ ను సన్మానించుకునే అవకాశం కలగడం తమకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నామని, చేనేత కళాకారులు వెల్ది హరిప్రసాద్ సిరిసిల్ల ప్రాంతానికి చెందిన వాడు కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్,పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి చేనేత కళాకారులు వెల్ది హరిప్రసాద్ దంపతులకు నూతన వస్త్రాలను అందించి 11 వేల రూపాయల నగదును కానుకగా అందించి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది, బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, ఇతర పుర ప్రముఖులు, వెల్ది హరిప్రసాద్ దంపతులకు అభినందనలు తెలియజేశారు.




## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ టౌన్ :**



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు.అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ముందుగా పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు దర్శనంలో ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

## బాల రాముడి ప్రతిష్టచడం చాలా గొప్ప విషయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య రుద్రంగి**



అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని హనుమాన్ ఆయలంలో వద్ద బాల రాముడు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిరంలో శ్రీ బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం దేశానికి అన్నారు. శ్రీరాముడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. అనంతరం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో హనుమాన్ ఆయలంలో శ్రీరామ భక్తులు భజన కీర్తనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంకాలం శ్రీరాముడి శోభాయాత్ర గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, డైరెక్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ తర్రె ప్రభలత-మనోహర్ నాయకులు సామ మోహన్ రెడ్డి, చలకల తిరుపతి, మంచె రాజేశం, బైరి గంగమల్లయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, నంద్యాడపు వెంకటేష్, ఎర్రం గంగనర్సయ్య, మాడిశెట్టి అభిలాష్, లచ్చిరెడ్డి, సూర యాదయ్య, గంధం గంధం మనోజ్, గుగ్గిళ్ళ వెంకటేష్, ఇప్ప మహేష్, పల్లి గంగాధర్, దుబ్బాక గంగాధర్, పూదరి మహిపాల్, గణేష్, శ్రీనివాస్ వార్డు సభ్యుల, శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు తో పాటు గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలి

**- సిపిఐ నాయకులు కడారి రాములు**

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ బ్రిడ్జి సమీపంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డటువంటి యువ తకు లక్ష ఉద్యోగాలు కల్పి స్తామని ఇప్పటివరకు తెల ంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరికి ఉద్యోగం ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగ చేసేవాళ్లను భర్తను ఒక్క జిల్లాలో భార్యను ఒక్క జిల్లా మార్చడం జరిగింది. దీంతో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటూ ఎన్నో సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదు. వెంటనే వారి సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం కృషి చేయాలని లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఉన్నత చదువులు చదివిన యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోరా శ్రీను ఆకుల ఆంజనేయులు డప్పు శీను గంగని మల్లేశం కుమ్మరి చిన్న కొమురయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజల వద్ద నుండి స్వీకరించిన ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించేదుకే గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో బాధితుల నుండి 13 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 13 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులను బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్క రించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటుగా ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

## భక్తులకు ఉచితంగా పాలు పంపిణీ చేసిన పోలీసులు..

**- దేవుడి కోసం భక్తులు... భక్తుల కోసం పోలీసులు...**

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గత రెండు సంవత్సరాలుగా డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో దర్శనార్థం వచ్చిన భక్తులు క్యూలైన్ లో వేచి చూస్తున్న సమయంలో వారికి ఉచితంగా వేడి పాలను పంపిణీ చేస్తున్నారు. ప్రతి ఆది, సోమవారాల్లో ఉదయం ఉచితంగా వేడిపాలను భక్తులకు అందిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా రాజన్న ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు పోలీస్ శాఖ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సోమవారం ఉదయం భక్తులకు ఉచితంగా పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు కూడా పోలీసు వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి సీఐ కరుణాకర్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది సేవాసమితి వారు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష నిర్వహణ

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠ శాలలో సోమవారం నాడు పాఠశాలస్థాయి చెకు ముకి సైన్స్ టాలెంట్ పరీక్షను నిర్వహిం చినట్లు, సుమారు 86 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ తెలిపారు. ఈ పరీక్షలో పాఠశాల స్థాయిలో యిలో ఎనిమిదవ తరగతి నుండి కె. భానుచరన్, తొమ్మిదవ తరగతినుండి సి. అక్షయ, పదవతరగతి నుండి పి. అమూల్య ప్రథమస్థానం పొందారని సైన్స్ ఉపాధ్యాయులు ఎం. రామక్రిష్ణ టెలిపారు.

## శ్రీ సాయి ఆలయము లో శ్రీ రామ నామ భజన.

**సూర్య వేములవాడ టౌన్**



సోమవారం వేములవాడ శ్రీ సాయిబాబా ఆలయంలో అయోధ్య సీతారాముల ప్రతిష్టాపన సందర్భంగా ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు శ్రీ రామనామ మంత్ర జపము, 10 గంటల నుండి 12:30 వరకు భజన కార్యక్రమములు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం రామనామస్మరణతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థ అధ్యక్షులు వారాల దేవయ్య,కార్యదర్శి గంప రాజేందర్ ,ఉపాధ్యక్షులు కోనమ్మ గారి నాగరాజు, కోశాధికారులు బండారి కుమార్, కూర రమేష్, తొగరి వెంకటేష్, ఎంబేరి నరసయ్య, పీచర రవీందర్రావు లు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.

## రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ టౌన్**



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలోని శ్రీసీతారాముల స్వామి వార్లకు అర్చక స్వాములు,వేద పండితులు రామాలయంలో అయోధ్య రామ మందిర ంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట నేపద్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.



## నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులుగా సావన పెల్లి శంకర్ , అధ్యక్షులుగా కట్ట శేఖర్ , ఉపాధ్యక్షులుగా కట్ట ప్రవీణ్ , ప్రధాన కార్యదర్శిగా కట్ట జగదీష్ వర్ధన్ , కార్యదర్శిగా కట్ట నాగరాజ్, కోశాధికారిగా నాగి భరత్, ప్రచార కార్యదర్శిగా కట్ట సత్తయ్య ను కుల పెద్ద మనుషుల సమక్షంలో ప్రజల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన గుండ్ల కనకయ్య గత పది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. నీలోజిపల్లి గ్రామ స్తులు ఆర్థిక సహాయంగా 25200 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసిసెల్ మండల అధ్యక్షులు అనుముల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి తిరుపతి, కూస అంజిరెడ్డి, కూస నరేష్ కుమార్, ఉన్నారు.

# కరీంనగర్ నగరంలో పర్యటించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్

## - సమ్మక సారలమ్మల జాతరకు చేయబోయే ఏర్పాట్ల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు సుడిగాలి పర్యటన చేశారు. సోమవారం రోజు నగరంలోని పలు ఆలయాలను సందర్శించి.... పత్యేక పూజలు చేశారు. 18,19 డివిజన్ పరిదిలో గల శ్రీ కంకాలమ్మ కేతేశ్వర ఆలయాన్ని నగర ప్రథమ పౌరులు మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పోరేటర్లు సుధగోని మాధవి కృష్ణ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్ తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మేదర సంఘం ఆధ్వర్యంలో కంకాలమ్మ కేతేశ్వరులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుచున్నారు. ఆలయ ఆవరణలో నూతన కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం రేకుర్తి గుట్ట సమీపంలో గల సమ్మక సారలమ్మ వనదేవతలను ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్ రావు దర్శించుకున్నారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పిబ్రవరి మాసంలో జరిగే వనదేవతల జాతరకు నగరపాలక సంస్థ ద్వారా చేయబోయే ఏర్పాట్లను మేయర్ ను అడిగి తెలుసుకొని...ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం రేకుర్తిలోని అమృతేశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామీ వారికి ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నారు. మరో వైపు నగరంలోని టవర్ సర్కిల్ సమీపంలో వాల్మీకి మహర్షి దేవాలయాన్ని ప్రారంభించి.... వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాల వేసి ప్రత్యేక పూజలు చేసి... మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం లో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే గొప్ప వనదేవతల జాతర సమ్మక్క సారలమ్మ జాతర అన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేకుర్తిలో అత్యంత వైభవంగా వనదేవతల జాతర సాగుతుందన్నారు. నగరపాలక సంస్థ పరిదిలో ఉన్న రేకుర్తి సమ్మక్క సారలమ్మ జాతర పాలకవర్గం ఆద్వర్యంలో ఘనంగా జరుగుతుందని తెలిపారు. నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు సమ్మక్క సారలమ్మ జాతరకు నగరపాలక సంస్థ నుండి కోటి రూపాయల నిధులు కేటాయించి.... భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ... సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే సమ్మక్క గద్దేల చుట్టు సీసీ రోడ్లు వేసి... రేలింగ్ ఏర్పాటు చేసి... గుట్టకు మెట్ల నిర్మాణం చేయడం, స్నానాలకు గదులు ఏర్పాటు చేయడం, కేనాల్ ను శుద్ది చేయడం లాంటి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మల్లీ వచ్చే ఫిబ్రవరి మాసంలో సమ్మక్క సారలమ్మ జాతర జరగనుంది కాబట్టి మల్లీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించేందుకు నగరపాలక సంస్థ ద్వారా జాతర ఏర్పాట్లకు మరో కోటి రూపాయల నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరిగే వనదేవతల జాతర కు మున్సిపల్ పాలకవర్గం పక్షాణ సుమారు కోటి రూపాయల నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. సమ్మక్క సారలమ్మ



జాతర కు రెండు మూడు రోజుల్లో జాతర ఏర్పాట్ల పనులు ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. ఈ సారి కూడ 5 లక్షలకు పైగా భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శిచుకొని మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం గానీ పోలీస్ యంత్రాంగం తగు చర్యలు చేపట్టాలన్నారు. జాతర 5 రోజుల ముందు నుండే కెనాల్ నుండి నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి దాని పై ఎలాంటి ఆక్షన్ ప్లాన్ లేదని... త్వరగా ఆక్షన్ ప్లాన్ చేయాలని డిమాండ్ చేశారు. ఎక్కడ భక్తులకు అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం కూడ చర్యలు తీస్కోవాలని అన్నారు. చేసి ఏర్పాట్ల చర్యలు ప్రారంభం చేయాలని కోరారు. నగరపాలక సంస్థ ద్వారా జాతర సందర్భంగా నగరపాలక సంస్థ నుండి పారిశుద్ధ్యం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పోరేటర్లు సుధగోని మాధవి కృష్ణ, ఏదుల్ల రాజశేఖర్, వంగల శ్రీదేవి పవన్, పిట్టల వినోద శ్రీనివాస్ మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## - కలెక్టర్ ముజామిల్ ఖాన్.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ, అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఫలితాల సాధన దిశగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. 10వ తరగతి పరీక్షలో ఆశించిన ఫలితాల సాధన కోసం జిల్లాలోని ప్రతి రెండు ఉన్నత పాఠశాలలకు జిల్లా అధికారులను ఇంచార్జిలుగా నియమిస్తున్నామని, సదరు పాఠశాలలో నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక తరగతులు, వేకప్ కాల్స్ మొదలైనవి కట్టుదిట్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సైతం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రతిరోజు కొంతమంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేయడం జరుగుతుందని, అదనపు కలెక్టర్లు, ఉన్నతాధికారులు సైతం తల్లిదండ్రులకు ఫోన్ చేసి పిల్లలు చదువుకునేలా ఇంటిలో ఆహ్లాదకరమైన ప్రశాంత వాతావరణ కల్పించాలని కోరాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సి.హెచ్. మధుమోహన్, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన తాసిల్దార్ రాణి



**సూర్య, ఇల్లందకుంట**

సూర్య దినపత్రిక క్యాలెండర్ ను సోమవారం మండల తాసిల్దార్ రాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోనికి తీసుకెళ్తూ అనునిత్యం ప్రజలను చైతన్య పరుస్తూ పత్రికలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవీందర్, గిరిధర్ రవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం (TAOS) డైరీ – 2024, క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సలహాలు సూచనలు చేస్తూ అధిక దిగుబడులు సాధించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, రాష్ట్ర సహ అధ్యక్షుడు కాంతారావు ,జిల్లా అధ్యక్షులు ప్రకాష్, ప్రధాన కార్యదర్శి, నాగా ర్జున, కోశాధికారి ఉమాపతి, శ్రీనాథ్ , ఏడీఏ పెద్దపల్లి , వ్యవ సాయ అధికారులు ప్రమోద్, మోహన్, రాంబాబు, అలివేణి, ప్రత్యూష, అనిత, శ్రీకాంత్, డేవిడ్ రాజు పాల్గొన్నారు.



# హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

## - జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగిన ధర్మపురి క్షేత్రం - జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి

**సూర్య ధర్మపురి:**

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం జరిగిన బైక్ ర్యాలీని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మునిసిపల్ చైర్ పర్సన్ సంగి సత్యమ్మ జండా ఊపి ప్రారంభించారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిస్టాపన సందర్భంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో హిందూ ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ద్విచక్ర వాహనం నడుపుతూ ర్యాలీలో పాల్గొనడంతో బిజెపి, హిందూ ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. శివాజీ విగ్రహం నుండి, అంబెడ్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా, బ్రాహ్మణ సంఘం, గాంధీ, నంది కూడళ్ల మీదుగా దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ అయోధ్యలో బాల రాముడు విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా హిందూ ఐక్య వేదిక ఆద్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పార్టీలకతీతంగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. సందర్భంగా ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి



దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయంలో వారం రోజులుగా జరుగుతున్న శ్రీ ప్రేమిక వరద వేద పరిపాలన సభ ముగింపు సందర్భంగా ఈనెల 24 న జరుగు పూర్ణహుతిలో కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యే కోరారు. ధర్మపురి ప్రజలుకు ఏ సమస్య వచ్చిన నేరుగా తన వద్దకు వచ్చి చెప్పవచ్చు అని ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి రేనవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామన్న, హిందూ ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అయోధ్యలో రామాలయ ప్రారంభం సందర్భంగా పట్టణంలోని ఆలయాల్లో భక్తులు పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అయోధ్య రామ మందిరంలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయాలకు తరలిరావడంతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. ఆలయాలను రకరకాల పూలతో అందంగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాలు రామనామ స్మరణతో మార్మోగాయి. పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పెద్దపెల్లి బస్టాండ్ లో ప్రయాణికులకు ప్రసాదం పంపిణీ చేశారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకున్నాయి. మహిళలు తమ ఇళ్ళ ముందు ఆకర్షనీయమైన ముగ్గులతో, విద్యుత్ దీపాలతో ఇంటిని అలంకరించారు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





# విద్యార్థులకు పాఠ్యపుస్తకాలే సర్వస్వం కాదు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



విద్యార్థి యూనివర్సిటీ సిలబస్ ప్రకారం చదవడమే కాకుండా పాఠ్యేతర కార్యాచరణ, సహ పాఠ్య కార్యకలాపాలలలో పాల్గొనడం వలన విద్యార్థికి పరిపూర్ణ వ్యక్తిత్వం వస్తుందని సేల్ ఫోర్స్ డాట్ కాం కంపెనీ సీనియర్ డెవలపర్ గాజుల సాయి కుమార్ అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ లో జరిగిన కేస (కిట్స్ ఎలక్ట్రికల్ స్టూడెంట్స్ అసోసియేషన్) ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి కళాశాలలో ఉన్నప్పుడే ఉద్యోగం కోసం కావాల్సిన నైపుణ్యంలో నేర్చుకోవాలని, ఒకసారి చదువు పూర్తి అయిన తర్వాత నేర్చుకునేందుకు వీలుపడదని, విద్యార్థి అసోసియేషన్ లో పాల్గొనడం వలన విద్యార్థికి సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ మాట్లాడుతూ స్టూడెంట్ ఆక్టివిటీస్ లో పాల్గొనడం వలన విద్యార్థికి న్యాయకత్వ లక్షణాలు వస్తాయని, విద్యార్థి అనుభవ పూర్వకంగా నేర్చుకుంటారని అన్నారు. ఏ ఏ కార్యక్రమాలు ఎప్పుడు నిర్వహించాలో విద్యార్థులే ప్రణాళిక వేసుకోవడం వలన ఎంతో ఉపయోగం ఉంటుందని, విద్యార్థికి, ఉద్యోగానికి సంబంధించిన విషయ పరిజ్ఞానం నేర్చుకొనుటకు వీలుంటుంది అని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య మాట్లాడుతూ ఎక్స్ట్రా కరికులర్, కో కరికులర్ ఆక్టివిటీస్ విద్యార్థి యొక్క సామర్థ్యాన్ని రెట్టింపు చేసి విద్యార్థిని క్రమబద్ధమైన మార్గంలో నడిపించుటకు ఉపయోగపడతాయని, చదువు మాత్రమే విద్యార్థికి భవిష్యత్తు ఇవ్వలేదని, విద్యార్థులు తప్పనిసరిగా చదువుతో పాటు వివిధ కార్యక్రమాలలో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోగేష్ పుండలిక్, కళాశాల రిజిస్ట్రార్ పి. వెంకటయ్య, కేస అధ్యాపక సమన్వయకర్త ఎం. రాకేష్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సిరిసిల్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కిషోర్ చంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత మహోత్సవం లో భాగంగా వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం సిరిసిల్లాలో నిర్వహించారు ఈ నెల 15 నుండి వచ్చే నెల 14 వరకు భద్రత మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ ఫిట్నెస్ కోసం వచ్చిన వాహనదారులకు రోడ్డు భద్రతపై ఎంబీఐ కిషోర్ చంద్ర రెడ్డి అవగా హన కల్పించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల్ని తగ్గించినవాళ్ళం అవుతామని కిషోర్ చంద్ర రెడ్డి అన్నారు.

## బాల రాముని ప్రాణ ప్రతిష్టాపన సందర్భంగా మొక్కులు చెల్లించుకున్న నాయకులు

**సూర్య, వీణవంక**



అయోధ్యలోని బాలరాముని ప్రాణ ప్రతిష్టపన సందర్భంగా వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో కొమ్మిడి రాకేష్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, పత్తి దేవేందర్ రెడ్డి, పోతరవేన సతీష్ యాదవ్, శ్రీనివాస్, కిషన్ రెడ్డి, కొండల్ రెడ్డి, సమ్మిరెడ్డి, వీరారెడ్డి, రవీందర్ రెడ్డి, విద్యాసాగర్, శ్రీనివాస్ రెడ్డి, సమ్మయ్య, శ్రావణ్, రాజు లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వీణవంకలో శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**



అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని సోమవారం వీణవంక మండల కేంద్రంలోని శివాలయములో మండలంలోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు బారులు తీరి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన శ్రీరాముని శోభ యాత్రలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, సర్పంచ్ నీల కుమార్, ఉప సర్పంచ్ భానుచందర్ లతో పాటు పార్టీలకతీతంగా నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

**- ముత్తారం తాహాశీల్దార్ బి రాజేశ్వరి**

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్, పోతారం గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ లో 10వ తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత శాతం పెంచుటకు ముత్తారం తహశీల్దార్ బి రాజేశ్వరి ముత్తారం, పోతారం హైస్కూల్లను దత్తత తీసుకున్నారు. సోమవారం ప్రభుత్వ హైస్కూల్ ముత్తారం నందు తహశీల్దార్ 10వ తరగతి విద్యార్థులతో మమేకమై ముచ్చటించారు. ప్రిన్సిపాల్ పద్మాదేవి తో మాట్లాడారు. ఒక అమ్మాయి స్కూల్ కు రావటం లేదని తెలుపగా, తహశీల్దార్ వెంటనే విద్యార్థిని అనవేన అనుష్క ఇంటికి వెళ్లి అమ్మాయి తల్లి రాజేశ్వరి తో మాట్లాడటంతో మా అమ్మాయిని స్కూల్ కు పంపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగుల సంతోష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో శ్రీ రామ ప్రతిష్ఠ కార్యక్రమాలు

**సూర్య, హుజురాబాద్**



అయోధ్యలో బాల రాముని ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం హుజురాబాద్ పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ నెక్స్ట జెన్ పాఠశాలలో సీతారామ వేషధాలతో పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. టెట్రా హెడ్రాన్ పాఠశాలలో జైశ్రీరామ్ ముగ్గు వేశారు. మాంటిస్సోరి పాఠశాలలో జైశ్రీరామ్ అక్షరాల మాదిరిగా పిల్లలు కూర్చుని తమ భక్తిని చాటారు. వివేకవర్ధిని, న్యూ శాతవాహన, న్యూ కాకతీయ, ఆదర్శ, కృష్ణవేణి, విపిఎస్, కేరళ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.

## వీణవంక మెయిన్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



సమ్మక్క - సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో వీణవంక మండల కేంద్రం లోని నాలుగు వరుసల రోడ్డు నిర్మాణ కార్యక్రమం లో పోలీస్ స్టేషన్ ముందు రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం వీణవంకలోని రోడ్డు పనులను అధికారులతో పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని, తాను ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే ఒక్కొక్కటిగా అన్ని పనులు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా వీణవంక రోడ్డును మొదటగా పూర్తి చేస్తానని ఇప్పటికే అధికారులతో పాటు ఎస్సారెస్పీ అధికారులతో కూడా మాట్లాడానని, వెంటనే రోడ్డు పూర్తి చేస్తామని అన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతర కోసం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించి జాతరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తిరుమల రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎస్ఐ బి. వంశీ కృష్ణ, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, విద్యుత్, పంచాయితీ అధికారులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పనులు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామ శివారులో గల సమ్మక్క సారలమ్మ జాతర వద్ద సోమవారం పనులను ప్రారంభిం చారు. సమ్మక్క సార్ ఎల్లమ్మ జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ గౌరవ అధ్యక్షుడు పిడుగు నరసయ్య గుండా నరసయ్య లు సమ్మక్కల వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభిం చారు. ఫిబ్రవరి నెల 21, 22, 23, 24 తేదీల్లో సమ్మక్క సారల జాతర నిర్వహించడం జరుగుతుంది. దీనికిగాను గజ్జల వద్ద మరియు జాతర ప్రదేశంలో పనులను ప్రారంభించారు. అలాగే గురువారం నుంచి పూర్తిస్థాయిలో పనులు నిర్వహించడం జరుగుతుందని కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ తెలిపారు. కమిటీ వారి ఆధ్వర్యంలోనే పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## ఇసుక నిల్వ స్వాధీనం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక గ్రామ మానేరు వైపు పోలీసులు గస్తి తిరుగుతుండగా సుమారు 15 ట్రాక్టర్ల నిల్వ గల ఇసుక కనిపించడంతో దీనిపై గ్రామంలో విచారించగా ముందుకు రాకపోవడంతో అట్టి నిల్వను స్వాధీన పరచుకుని తహశీల్దార్ తిరుమల రావు సమాచారం అందించినట్లు ఎస్ఐ వంశీ కృష్ణ తెలిపారు.

## అయోధ్య రామ మందిర ఆర్ట్ వేసి అభిమానం చాటిన సాత్విక

**సూర్య, వీణవంక**



అయోధ్యలో శ్రీరాముని ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా అయోధ్య రామ మందిరం ఆర్ట్ వేసి తన అభిమానాన్ని చాటుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు నరసింహారాజు కూతురు సాత్విక అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జెండా ఎగరేసి ఇంటి ముందు ముగ్గులు వేయాలి అనే నినాదంతో ముగ్గులకు బదులుగా నాలుగు గంటలు కష్టపడి అయోధ్య రామ మందిరాన్ని ఆర్ట్ వేసి తమ అభిమానాన్ని చాటుకుంది.

## దుర్శేడ్ లో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలో సోమవారం అయోధ్యలో జరిగే శ్రీరామవిగ్రహ ప్రతిష్ఠాపన పురస్కరించుకుని వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ పూజారి శ్రీ చిగురాల మధుసూదన చారి, మన్విత్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఉత్సవ మూర్తులకు, ఆంజనేయస్వామి వారికి ఫల పంచామృత అభిషేకము అష్టోత్తర పూజ హారతి. తీర్థప్రసాద వితరణ చేశారు, అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పల్లకి సేవ ఊరేగింపు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల వెంకటమ్మ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, మాజీ ఉపసర్పంచ్ కోరు కంటి వేణుమాధవ్, వార్డ్ మెంబర్ కోరు కంటి వెంకటేశ్వరరావు, నందాల తిరుపతి, బుర్ర హరీష్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార వితరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలిక జూనియర్ కళాశాల విద్యార్థులకు సాయంత్రం అల్పాహారాన్ని అందించి వారి ఔతార్యాన్ని చాటుకున్నారు. సిరిసిల్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎగ్జామ్స్ ప్రారంభం అయ్యే వరకు ప్రతిరోజు సాయంత్రం అల్పాహారాన్ని అందించేందుకు ముందుకు వచ్చారు. ఈరోజు అట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పౌష్టికమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించినప్పుడు వారు చదువులో మరింత రాణిస్తారని జ్ఞాపకశక్తి పెరుగుతుందని హాజరైన వక్తలు తెలిపారు. ప్రతి ఒక్కరు శ్రద్ధగా చదివి ఉత్తీర్ణులై కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వనజా కుమారి, సిరిసిల్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నంగునూరు శ్రీకాంత్, కార్యదర్శి దోర్నాల శ్యాంసుందర్ రెడ్డి, పి డి జి అనంతల శివప్రసాద్, గుగ్గిల జగన్ గౌడ్, బుడిమె శివప్రసాద్, కళాశాల లెక్చరర్లు పాల్గొన్నారు.

## అధికారులకు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3, ఏపీఏ డివిజన్‌లలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు సెంటినరీ కాలనీలో గల అధికారుల క్వాటర్స్ కొరకు సోమవారము జిఎం కార్యాలయం నందు క్వాటర్స్ కేటాయింపు కొరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వాటర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఐదుగురు అధికారులు హాజరై, ముగ్గురు క్వాటర్స్‌ను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే అలాట్మెంట్ లెటర్స్ ఇస్తామని ఆర్జీ-3 ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి తెలియజేశారు. ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు ఈ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డివైపిఎం జీ. శ్రీహరి తో పాటు మహేందర్ , సుధాకర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల కార్మిక వాడల్లో శ్రీరామస్మరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

జగమంత సంబరంలా ...భక్తి పరవశం అంబ రాన్ని తాకేలా అయోధ్య రామాలయ ప్రారంభో త్సవం అంగరంగ వైభవంగా జరగగా,సిరిసిల్ల పట్టణలో రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది. అపురూప మందిరం అయోధ్యలో ఆవిష్కృతమై నేడు రామయ్య కొలువుదీరిన వేల సిరిసిల్ల పట్టణంలో పలు హనుమాన్ దేవాలయాల వద్ద అన్ని వర్గాల ప్రజలు రామనామ స్మరణలతో ఆ రామయ్యను భక్తిశ్రద్ధలతో పూజించారు. 500 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత వేల కోట్ల మంది ప్రత్యక్ష,పరోక్ష వీక్షణల మధ్య అభిజిత్ లగ్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్టించగా ఆ అపురూప



ఘట్టాన్ని సిరిసిల్ల పట్టణంలోని పలు కూడళ్ళలో, దేవాలయాల్లో ఎల్ఈడి స్క్రీన్ లపై భక్తులు వీక్షించారు .సిరిసిల్ల పట్టణంలోని అన్ని దేవాలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణాలు వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.నేటి ఉద యం నుంచి దేవాలయాల్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది శ్రీ సీతారాముల విగ్రహాలను పురవీధులలో ఊరేగి ంపు నిర్వహించారు.అనంతరం దేవాలయా ల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కళ్యాణాలు నిర్వ హిం చారు. మరోవైపు యజ్ఞాలు హెూమాలు చేపట్టారు. సిరిసిల్ల పట్టణం లోని శాంతినగర్ హనుమాన్ దేవాలయంలో రామోత్సవాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం స్వామివారి శోభయాత్ర నేత్రపర్వంగా నిర్వహించారు. విద్యార్థుల ,మహి ళల కోలాటాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఇంకోవైపు సామూ హిక దీపోత్సవ కార్యక్రమం అందరిని కనువిందు చేసింది.ఆ దేవ దేవుడికి ఇదే మా హారతి అంటూ దీపాలను వెలిగించి ఇంటిల్లి పాది అక్షింతలను వారి శిరస్సులపై చల్లుకొని పునీతులయ్యారు.

## యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ జెండాను సోమవారం ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబు తమ్ముడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు చురుకుగా ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయాలని కోరారు. కలవచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి, రామగుండం కార్పోరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, యంపిపి ఆరెల్లి దేవక్కకొమురయ్య, యంపీటీసీ కొట్టె సందీప్, రామగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రొడ్డ బాపు, ఉప సర్పంచ్ వేము కనకయ్యలతో పాటు పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెమిని గౌడ్, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ కార్యదర్శి దాసరి మనోజ్, లొంకకేసారం అధ్యక్షులు వీరగోని శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ముచ్చ కుర్తి శ్రీనివాస్, గ్రామ శాఖ బీసీ సెల్ అధ్యక్షులు వీరబోయిన రాజమౌళి గౌడ్ మండల ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ తాహసిల్దార్ గా భాద్యతల స్వీకరణ

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల మొదటి డిప్యూటి తాహసిల్దార్‌గా ఎడ్ల అనిల్ కుమార్ సోమ వారం ఎండ పల్లి తాహసిల్దార్ ఉదయ్ కుమార్ కు రిపోర్టింగ్ పత్రాలు అందజేసి భాద్యతలు స్వీకరించారు. ఎండ పల్లి మండల డిటిగా బాధ్యతలు స్వీకరించ డంతో రెవిన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అయోధ్యలో బాలరాముడు ప్రతిష్ట లో భాగంగా అక్షర స్కూల్ ర్యాలీ

**సూర్య ఎండపల్లి 02**



మండలంలోని రాజరంపల్లి గ్రామంలో సోమవారం అయోధ్య లో బాలరాముడు ప్రతిష్ట లో భాగంగా అక్షర స్కూల్ ఆధ్వర్యంలో డీజే నినాదాలతో జైశ్రీరామ్ అనే నినాదాలతో విద్యార్థులు భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ టీచర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కావ్యాత్తుల ర్యాలీ

**సూర్య వేములవాడ**



జాతీయ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రలో ఆయన పై జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో బెంబేలెత్తిపోయిన బీజేపీ గుండాలు అస్సాం లోని సోనిత్ పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారని అన్నారు. బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిచాలన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్యాల సిఐగా దామోదర్ రెడ్డి బాధ్యతలను చేపట్టారు

**సూర్య మల్యాల**



మల్యాల సిఐగా దామోదర్ రెడ్డి సోమవారం మల్యాల పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ దామోదర్ రెడ్డికి ఎస్ఐలు అశోక్ కుమారస్వామి కలిసి పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అపర భద్రాద్రిలో సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

**సూర్య ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్టను కనులారా చూసేందుకు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయడమే కాకుండా వారికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. సాయంత్రం సహస్ర దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ అపూర్వ ఘట్టాన్ని తిలకించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామ జపంతో మారుమ్రోగింది. కార్యక్రమానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఆటంకం కలవకుండా ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్ పటిష్ట భద్రతను కల్పించారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ వెంటనే ప్రారంభించాలి

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరిన సర్పంచ్ గున్నాల అరుణ**

**సూర్యకోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ను వెంటనే ప్రారంభిం చాలని సర్పంచ్ గున్నాల అరుణ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరారు. సోమవారం ఆయనను మర్యాదపూ ర్వకంగా కలిసి గ్రామంలోని సమస్యలను, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిం చారు. గ్రామంలో రైతులు లో వోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, వారానికి రెండుసార్లు విద్యుత్ బ్రేక్ డౌన్ అవుతుందని గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించి అందుబాటులోకి తీసుకువస్తే లో వోల్టేజ్ సమస్య తీరుతుందన్నారు. అలాగే గ్రామాల్లోని ఎస్సీ బాలుర వసతి గృహంలో రూ.25లక్షల నిధులతో డైనింగ్ హాల్, లివింగ్ రూమ్, లైబ్రరీ రూంల నిర్మాణ పనులు పూర్తయ్యాయని వాటిని ప్రారంభించే విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గున్నాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**సూర్య ఓదెల**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఓదెల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సోమవారం రోజు కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి, అధికారులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లికార్జున స్వామి కృపాకటాక్షాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బొడుక సదయ్య, ఆలయ డైరెక్టర్లు ఎమ్మెల్యేకు స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు, కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, గుండెటి ఐలయ్య యాదవ్, గోపు నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా అన్నదానం

**సూర్య మల్లాపూర్**



మండలంలోని రేగుంట గ్రామానికి చెందిన సామ శరత్ రెడ్డి జన్మది నం సందర్భంగా సోమవారం స్థానిక నివేదిత వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ.. వేడుకల పేరుతో యువత చేస్తున్న వృదా ఖర్చులు మానుకోవాలని ఎదుటివారికి సాయం చేయాలని కోరారు.

## శివాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం లో అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు మద్ది రాజశేఖర్ సుగుణమ్మ మద్ది శివప్రసాద్ లలిత మద్ది రవికుమార్ మమత సహకారంతో అయోధ్యలోని శ్రీ రామచంద్రస్వామి ప్రతిష్ట మహెూత్సవాన్ని ఎల్ఇడి స్క్రీన్ ద్వారా జమ్మికుంట ప్రజలు వీక్షించారు భక్తులు భవాని భజన మండలి వారిచే విష్ణు సహస్రనామ పారాయణము హనుమాన్ చాలీసా శ్రీరామరక్షా స్తోత్రం పారాయణం జరిపారు అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు కార్యక్రమంలో ట్రస్టీ కొండూరు దుర్గాప్రసాద్ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు భవాని భజన మండలి సభ్యులు భక్తులు ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ శర్మ తదితరులు పాల్గొన్నారు

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య ఓదెల**

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల ఇందుర్తి గ్రామ నికి చెందిన కంకణాల పవన్ రెడ్డి పై ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏ ఈ రాజమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కంకణాల పవన్ రెడ్డి తమ విధులకు ఆటంకం కలిగించి, దౌర్జన్యం చేస్తూ దూషించాడని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై శ్రీధర్ తెలిపారు.

## ధం మారో ధం యూత్ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం వితరణ

**సూర్య ధర్మపురి**



అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవాన్ని పురస్కరించుకొని ధర్మపురి కేంద్రం లో ధం మారో ధం యూత్ ఆధ్వ ర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ చేశారు. హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ, పరిసర ప్రాంతాల నుండి రాములవారి దర్శనానికై విచ్చేసిన భక్తులకు సుమారు 1500 మందికి యూత్ ఆధ్వర్యంలో పులిహోర, మంచినీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధం మారో ధం యూత్ అధ్యక్షులు ఒజ్జల లక్ష్మణ్, పట్టణ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు ఆకుల రాజేశ్, వేముల రాజేష్, వంశీ, మున్నూరు కాపు సంఘం నాయకులు శీలం విలాస్, మున్సిపల్ కౌన్సిలర్ అయ్యోరి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వేసంగి పంటకు నీళ్లను పొదుపుగా వాడుకోవాలి

**- ఏవో రజిత**

**సూర్య, ఇల్లందకుంట**



వేసంగి పంటకు నీళ్లను పొదుపుగా వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి రజిత రైతులను కోరారు. ప్రస్తుత పంట పొలాలను పరిశీలించిన అనంతరం రైతు సోదరులకు ఆమె కొన్ని సూచనలు చేశారు. ప్రస్తుతం టైబందీ పద్ధతిలో కెనాల్ నీళ్ల విడుదలకు సూచనలు ఉన్నందున సొంత నీటి సదుపాయం చూసి నాటు వేసుకోవాలని అన్నారు. వీలైనంతవరకు స్వల్పకాల ఆరుతడి పంటలకు వెళ్లాల్సిందిగా మనవి చేశారు. మార్చి 31 తర్వాత కెనాల్ నీరు లభ్యత లేకపోతే పంట చివరి దశలో సొంత నీటి వనరుల ద్వారా నీటి సదుపాయం కల్పించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం వరి నాటు వేసిన వారిలో మొగిపురుగు, జింక్ లోపం గమనించడం జరిగిందని మొగిపురుగు నివారణకు కార్బన్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు ఎకరాకు నాలుగు కిలోల చొప్పున వేసుకొని పొలంలో నీరు బయటకు పోకుండా చూసుకోవాలన్నారు. జింక్ లోప నివారణకు జెడ్ ఎన్ఎస్ఓ 4 ను లీటరుకు రెండు గ్రాములు చల్లుకోవాలన్నారు. పాటుగా ఎరువు వేసేటప్పుడు యూరియాతోపాటు పొటాష్ తప్పనిసరిగా వేయాలన్నారు. పొటాష్ వాడుకవలన మొక్కకు తెగులు తట్టుకునే శక్తితో పాటు గింజ సరిగా పెట్టడానికి కూడా తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రజిత, ఏఈఓ రాకేష్ , రైతులు పాల్గొన్నారు.

# రామనామ స్మరణ తో మార్మోగిన గ్రామాలు

**- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు - ధర్మారం లో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు**

**సూర్య కోనరావుపే**

కోనరావుపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలు రామనామస్మరణతో మార్మోగాయి. అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా గ్రామాల్లోని సీతారాముల ఆలయాలతో పాటు హనుమాన్ ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం కోదండ రామస్వామి ఆలయంలో బిజేపీ స్టేట్ లీడర్ డాక్టర్ చెన్నమనేని



వికాస్ రావు, దీప దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మారం గ్రామంలో గ్రామస్తులు సీతారాముల మూల విరాట్ లను పల్లకిలో ఉంచి మార్కండేయ ఆలయం నుండి హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర గా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వేదికపై ఉంచి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వేములవాడ అనుబంధ ఆలయం మామిడిపల్లి సీతారామస్వామి ఆలయంలో అర్చకులు,భక్తులు కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. సుద్దాల లో స్వామి వారిని వేదికపై ఉంచి పూజలు చేశారు. కోనరావుపేటలో స్క్రీన్ పెట్టి అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెన్నమనేని శ్రీ



కుమార్,సుద్దాల ఎంపిటిసి కాశావేని మమత మహేష్ యాదవ్,కొలనూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ కాశావేని మహేష్ యాదవ్,మాజీ వైస్ ఎంపిపిలు తీగల రవీందర్ గౌడ్, గంగుల ఎల్లయ్య యాదవ్,బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ, వెంగలి వెంకన్న,వెలిశాల శ్రీనివాస్,రవీందర్,అసరి రాజు కుమార్,సిద్ధం శెట్టి శ్రీనివాస్,అతికం శ్రీనివాస్,పొన్నం తిరుపతి,కొలనూర్ ప్యాక్స్ డైరెక్టర్ ఇప్ప రాములు,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాఘవపట్నంలో రామయ్య పూజలు

**సూర్య గొల్లపల్లి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోనీ రామాలయంలో పురోహితులు సకల దేవతలను ప్రసన్నము చేసుకోవడానికి ఆలయంలో ఉన్న దేవి దేవతల భజన కీర్తన పూజ హారతి శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే విజయ మహా మంత్రమును భక్తుల తోటి అనిపిస్తూ రామయ్య పూజలు వైభవంగా గుండు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా గుండు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాఘవపట్నం గ్రామంలో రామయ్య పూజలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అయి శ్రీరాముడి జన్మస్థలం అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం ఘనంగా జరుపుకొని బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం పూర్తైన వేళ హిందూ ప్రజల 500 ఏళ్ల నాటి కల నెరవేరిందని ఈ కార్యక్రమాన్ని ప్రపంచంలోని భారతీయులందరి, భారతదేశంలోని ప్రజలందరి అదృష్టంగా భావించవచ్చు అన్నారు. తర్వాత 1992 సంవత్సరంలో అయోధ్యలో జరిగినటువంటి కరసేవ కార్యక్రమంలో పాల్గొన్న సింగిరెడ్డి జీవన్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, ఊట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఒంటెల లక్ష్మారెడ్డి కరసేవకులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గుండు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు రాఘవపట్నం ,గంగదేవిపల్లి , మండలంలోని పలు గ్రామాలలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిరిసిల్ల మున్సిపాలిటీ నిర్లక్ష్యం షటర్ల ధ్వంసం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పురపాలక సంఘానికి ఆదాయం తెచ్చే దుకాణాల సముదాయం అధికారుల, పాలకుల నిర్లక్ష్యానికి ధ్వంసం అయింది. సిరిసిల్ల మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతోందని దీనిపై సిబిఐ ఎంక్వయిరీ వేయిస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు తెలిపారు. సిరిసిల్ల మార్కెట్ ఏరియాలోని వెనుక భాగంలో గల దుకాణాల సముదాయంలోని 10 షెటర్లు ధ్వంసమై నిరుపయోగంగా మారాయి. మున్సిపల్ వారు ఇట్టి షట్టర్లలో బ్లీచింగ్ పౌడర్ నిల్వ ఉంచడం వల్ల వర్షం నీటికి తడిచే షెటర్లు తోపాటు గోడలు ధ్వంసం అయ్యే పరిస్థితికి వచ్చింది. సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి తన బంధువు బ్లీచింగ్ టెండర్ వేయగా పట్టి బ్లీచింగ్ను దుకాణ సముదాయాల్లో నిల్వ ఉంచాడు. దీంతో షెటర్లు తుప్పుపట్టి, ధ్వంసం అయ్యాయి. ధ్వంసమైన షెటర్లను పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి మున్సిపల్ అధికారులు, పాలకవర్గంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సిబిఐ ఎంక్వయిరీ వేయిస్తా మని మాజీ కౌన్సిలర్ ఏళ్ళే లక్ష్మీనారాయణ తెలిపారు. పరిశీలించిన వారిలో పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుబాల వెంకటేశం, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ స్వర్గం రాజు,పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి వెల్ది రమేష్, అడ్డగట్ల శంకర్, బిపేట కుమార్, మార్గం లక్ష్మణ్, అల్లే బాలరాజు, ఆడెపు రాజు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ప్రజావాణి అర్జీలకు గుణాత్మక పరిష్కారం చూపాలనీ జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రభుత్వ అధికారులకు సూచించారు. నిర్దేశిత సమయంలో ప్రజా ఫిర్యాదులు , వినతులు పరిష్కరించాలన్నారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి, ఆర్డీఓ లు ఆనంద్ కుమార్, మధు సూదన్ లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అనురాగ్ జయంతి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశి%శీ%చారు. ప్రజావాణికి 16 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ అనురాగ్ జయంతి వెల్లడించారు. రెవెన్యూ శాఖకు 8, జిల్లా పంచాయతీ అధికారికి 4, పౌర సరఫరాలశాఖకు, లీడ్ బ్యాంకు మేనేజర్, సిరిసిల్ల సెస్ కార్యాలయానికి, జిల్లా సంక్షేమ అధికారికి ఒక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని వివరించారు.

**-పరిష్కారానికి 78 అర్జీలు**

హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 78 మంది అర్జీలు సమర్పించారని కలెక్టర్ వెల్లడించారు. పరిష్కారానికి వాటిని జిల్లా కలెక్టరేట్ కు ఉన్నతాధికారులు పంపించారని తెలిపారు. ఆయా దరఖాస్తులను ఇప్పటికే సంబంధిత జిల్లా అధికారులకు పంపామన్నారు. అధికారులు వాటిని రెండు రోజుల్లో పరిష్కరించి నివేదిక ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మేడారంలో చొప్పదండి యువకుడు అనుమానాస్పద మృతి

**సూర్య చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన మంద వినయ్ కుమార్ (17)అనే యువకుడు మేడారం లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం చొప్పదండికి చెందిన మంద మహేందర్ కుమారుడు అయిన వినయ్ మరో ముగ్గురు స్నేహితులతో కలిసి ఈ నెల 21వ తేదిన బైక్ పై మేడారం జాతర వెళ్లారు. అయితే వారు ప్రయాణిస్తున్న బైక్ రోడ్డు ప్రమాదానికి గురైందని వినయ్ మృతి చెందినట్లు అక్కడి పోలీస్ లు ఫోన్లో సమాచారం ఇచ్చారని తెలిపారు. పోలీస్ ల సమాచారం తో వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ వెళ్లగా వినయ్ మృతదేహం చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ ఏమి జరిగిందనేది ఏమి తెలియడం లేదని తల్లి దండ్రులు రోదించారు. కాగా మృతుడితో పాటు వెళ్లిన ముగ్గురు స్నేహితులు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయడంతో తమ కొడుకు మృతి పై అనుమానాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. పోలీస్ లు తగిన విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## అయోధ్య పూజలు.. భారీ తెరపై ప్రత్యక్ష వీక్షణ

**సూర్య వేములవాడ**



అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం వేములవాడలో భారీ తెరపై ఏర్పాటు చేసి ప్రత్యక్ష వీక్షణం చేశారు. భాజపా, వీహెచ్పీ, భక్తుల ఆధ్వర్యంలో రాజన్న ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన తెర వద్ద పెద్ద ఎత్తున భక్తులు ప్రత్యక్ష వీక్షణ చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, స్థానిక నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**- ఎస్ఐ వంశీకృష్ణ**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. సోమవారం వీణవంక మండల పరిధిలోని గ్రామాలలో ఎస్ఐ వంశీకృష్ణ పెట్రోలింగ్ చేస్తుండగా రామకృష్ణాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం సమీపంలో టిఎస్ 02 యుడి 2080/2079 నెంబర్ గల ట్రాక్టర్ ఇసుకతో లోడ్ తో రాగా ఆ ట్రాక్టర్ డ్రైవర్ ను ఇసుక రవాణా చేయుటకు ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయా....? అని ప్రశ్నించగా ఏమి లేవని, దొంగతనంగా కోర్కల్ మానేరు వాగు నుండి తీసుకెళ్తున్నాను సమాధానం ఇచ్చాడు. కాగా ట్రాక్టర్, డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి డ్రైవర్, ఓనర్ అయిన ఎల్కపల్లి రాజయ్య తండ్రి పర్వతాలు పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పనులు ప్రారంభం.

**సూర్య, కమాన్ పూర్**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామ శివారులో గల సమ్మక్క సారలమ్మ జాతర వద్ద సోమవారం పనులను ప్రారంభించారు. సమ్మక్క సార్ ఎల్లమ్మ జాతర కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ గౌరవ అధ్యక్షుడు పిడుగు నరసయ్య గుండా నరసయ్య లు సమ్మక్కల వద్ద కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఫిబ్రవరి నెల 21 22 23 24 తేదీల్లో సమ్మక్క సారల జాతర నిర్వహించడం జరుగుతుంది. దీనికిగాను గజ్జల వద్ద మరియు జాతర ప్రదేశంలో పనులను ప్రారంభించారు. అలాగే గురువారం నుండి పూర్తిస్థాయిలో పనులు నిర్వహించడం జరుగుతుందని కమిటీ చైర్మన్ పిడుగు శంకర్ తెలిపారు. కమిటీ వారి ఆధ్వర్యంలోనే పనులు పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లను చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## బాలరాముడి ప్రాణ ప్రతిష్టలో భాగంగా దేవాలయాలలో ప్రత్యేక పూజలు

**సూర్య ఎండపల్లి**



మండలంలోని అయోధ్య లో బాల రాముడు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారంఎండపల్లి, ఉండేడా ,ముంజంపల్లి ,మారేడుపల్లి ,రాజరాంపల్లి, గుడిసెల పేట, గొల్ల కోట కొండాపూర్ ,సూరారం పాత గూడూర్, పడకల్ కొత్తపేట ,అంబరి పేట,శానబండ ,చర్లపల్లి పలు గ్రామాల దేవాలయాలలో అయోధ్య బాల రాముడు ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ఆంజనేయస్వామి రామాలయాలలో శివాలయాల, దేవాలయాలలో పాలాభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాయపల్లి గ్రామ శివాలయంలో ఘనంగ ప్రత్యేక పూజ,అన్నదాన కార్యక్రమాలు

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామం లోని ప్రతిష్ట పుణ్య క్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం లో సోమవారం రోజు అయోధ్య లో ఐదు వందల సంవత్సరాల తరువాత శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగిన శుభ సందర్భంలో ఉదయము నుండి సాయంత్రం వరకు గ్రామ శివాలయ ప్రత్యేక పూజారి వేములవాడ అనంతరాములు ఆధ్వర్యం లో ఘనంగ పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పూజారి వేములవాడ అనంతరాములు భక్తులకు శ్రీ రాముని చరిత్ర, పట్టాభిషేకం గురించి వివరించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఆనంతరం మధ్యహ్నం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయము నుండి గ్రామం లోని భక్తులు పెద్ద ఎత్తున స్వామీ వారి ఆలయం నకు వచ్చీ కృప కటాక్షాలను పొందారు. ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొనీ కార్యక్రమం కోసం సహాయ సహకారాలు అందించారు.



# అయోధ్యకు మద్దతుగా... శ్రీరామ కళ్యాణం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో సోమవారం ఘనంగా శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహోత్సవం జరిగింది. అయోధ్యలో బాల రాముడి అభిజిత్ లగ్నంలో ప్రాణప్రతిష్ట జరిగిన విషయం విదితమే. ఈ క్రమంలో 34 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా అర్చకులు సౌమిత్రి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం జరిగింది. జై శ్రీరామ్...జైజై శ్రీరామ్... అనే భక్తుల నినాదాలతో దేవాలయం మార్మోగింది. కళ్యాణ మహోత్సవం లో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీపాదరావు ట్రస్ట్ చైర్మన్ ఐటీ శాఖ మాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు తమ్ముడు దుద్దిల్ల శీను బాబు దేవాలయంలో



పూజలు నిర్వహించారు. భక్తులకు అయోధ్యా కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, ఎంపీటీసీ ధర్ముల రాజసంపాత్, వార్డ్ సభ్యులు కెక్కేర్ల ఉష,కొడారి సది, ఆలయ కమిటీ సభ్యులు, భారీగా భక్తులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని కోదండ రామాలయంలో, హనుమాన్ దేవాల యాల్లో శ్రీ సీతారామచంద్ర కళ్యాణ మహో త్సవం ఘనంగా నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యాలయంలో ఎంపివో కాటం భాస్కర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ కాపుర బోయిన శ్రీదేవి భాస్కర్, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పల్లె ప్రతిమ పీవీరావు (రత్నపూర్), గంట పద్మ వెంకటరమణ రెడ్డి(కల్వ చెర్ల), అల్లం పద్మ తిరుపతి(పన్నూర్), ఎండి. మంజూరు (లొంకకేసారం), కొండవేన ఓదెలు (నాగేపల్లి), బుర్ర పద్మ శంకర్(బేగంపేట), గాజుల ప్రశాంతి (నవాబ్ పేట), బడికెల విజయ శ్రీనివాస్ (లద్నాపూర్), మైదం కుమార్(ఆదివారం పేట), పాశం ఓదెలు యాదవ్(రాజాపూర్), దాసరి లక్ష్మి (సుందిళ్ల), సిహెచ్.నాగరాజు(పెద్దంపేట), దాస రి శంకర్ (చందనాపూర్), ఎంపిటిసి లు ధర్ముల రాజ సంపత్, మేడగొండ ఉమా రాజయ్య, మార గోని కరుణ, ముస్త్యాల శ్రీనివాస్, కాటం సత్యం, మహేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

**సూర్య హుజురాబాద్**



భారత్ జూడో న్యాయాయాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ పై బిజెపి నాయకులు చేసిన దాడికి నిరసనగా సోమవారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జూడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన చూసి ఓర్వలేని బీజేపీ గుండాలు అస్సాం లోని సోనిత్ పూర్ జిల్లాలో రాహుల్ పై దాడికి పాల్పడ్డార నీ అన్నారు, బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుల గుండాయీజం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ హుజరాబాద్ మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్ , రామారావు. సీనియర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, కాళీ దుస్సేన్, తౌ సిఫ్, ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, సలీం, నరేష్, నాగరాజు, సదయ్య, ఎర్ర రమేష్, నాగరాజు, శ్రీనివాస్, సలీం, ఇప్పలపల్లి చంద్రశేఖర్, రామకృష్ణ. మహిళా నాయకురాలు ఆలేటి సుశీల, వేముల పుష్పలత మల్లీశ్వరి, కరీమా, నిర్మల కూరపాటి రామచంద్రం. పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీరాముని రథయాత్ర వేడుకలు

**సూర్య - సుల్తానాబాద్**

అయోధ్య రామ జన్మభూమిలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట ను పురస్కరించుకొని పూసాల భక్త మార్కండేయ ఆలయ కమిటీ చైర్మన్, పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు వలస నీలయ్య ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో శ్రీరాముని రథయాత్రను ఘనంగా నిర్వహించారు. సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలకు 108 లీటర్ల పాలతో అభిషేకం చేసి ఉత్సవమూర్తులను సుల్తానాబాద్, పూసాల లో వీధుల్లో రామనామ స్మరణ భజన చేస్తూ రథయాత్ర నిర్వహించారు. సోమవారం భక్త మార్కండేయ స్వామి సీతారామచంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 2500 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. గత రెండు రోజులుగా జరిగిన వేడుకలకు సహకరించిన భక్తులకు వలస నీలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలస భాస్కర్, నల్ల శంకరయ్య, పేగడ కిషన్, ఆంజనేయులు, వెంకట శ్యామ్, నల్ల వెంకన్న, నల్ల రాజేశం, నల్ల గణేష్, మాటేటి శ్రీనివాస్, వలస రాజమౌళి, పోలు రాయమల్లు, పిట్టల బాలు , అడిగొప్పుల లింగమూర్తి, బూర్ల శ్రీధర్, పేగడ శ్రీనివాస్, పిట్టల బాలు, మల్లేశం, సుమన్, బుర్ర సునీల్ గడ్డం ఆంజనేయులు, గుర్రం కనక భూషణం, ఆంజనేయులు లతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హరి ప్రసాద్ దంపతులను సన్మానించిన మున్సిపల్ పాలకవర్గం

**సూర్య సిరిసిల్ల టౌన్**



అయోధ్య రామ మందిరంలో సీతమ్మ తల్లికి చీరలు నేసిన సిరిసిల్ల నేత కళాకారు వెల్ది హరిప్రసాద్ దంపతులను సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గం ఘనంగా సత్కరించింది. భవ్యమైన రామ మందిరం నిర్మాణం పూర్తి చేసుకొని ఈరోజు రాముని ప్రాణప్రతిష్ట జరుగుతున్న వేళ సీతమ్మ తల్లికి బంగారు చీరను నేసిన సిరిసిల్ల నేత కళాకారుడు వెల్ది హరి ప్రసాద్ ను సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో పాలకవర్గం ఘనంగా సత్కరించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని యావత్ ప్రపంచ ప్రజానీకం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రోజు ఎన్నో దశబ్ద కాలాల స్వప్నం సహకారం అయిన రోజు కుల మతాలక తీతంగా భారతీయులందరూ ఈరోజున ఎంతో సంతోషంగా రామ మందిరంలో అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ భారతదేశమంతటా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పేలా సంబరాలు నిర్వహిం చుకుంటున్నారన్నారు. ఇంతటి గొప్ప మహోత్స వంలో మన సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికులు వెల్ది హరప్రసాద్ ఆ సీతమ్మ తల్లి కోసం ఎంతో కళాత్మకంగా శ్రీరామ నామ నామంతో,శ్రీరాముని పట్టాభిషేకం, రామాయణంలోని వివిధ ఘట్టాలను, అయోధ్య శ్రీ రామ మందిరాన్ని ఇలా అనేక రామా యణ విషయాలను పొందుపరుస్తూ బంగారు చీర ను నేసి ఆ సీతమ్మ తల్లికి కానుకగా ఇస్తూ రామ భక్తిని చాటుకున్నారని అన్నారు. ఇంతే కాకుండా గతంలో జి 20 సదస్సు లోగోను, అగ్గిపెట్టెలో,సూది లో ఇమిడే చీరలను,ప్రముఖుల ముఖచిత్రాలతో కలిగిన వస్త్రాలను ఎంతో కళాత్మ కంగా తీర్చిదిద్ది చేనేత రంగంలో తనదైన ప్రతిభతో ముందుకు దూసుకు వెళ్తూ అంతర్జాతీయ స్థాయి లో మంచి పేరు సాధించి ఎంతోమంది చేనేత కళా కారులకు వెల్ది హరి ప్రసాద్ ఆదర్శంగా నిలుస్తు న్నారని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆయాజ్,వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ సందేశాన్ని అందించారు. వెల్ది హరిప్రసాద్ దంపతు లకు నూతన వస్త్రాలను అందించి 11 వేల రూపా యల నగదును కానుకగా అందించి ఘనంగా సన్మానించారు.

## గ్రామ గ్రామాన రామనామ స్మరణ.

**సూర్య ఓదెల**



అయోధ్య శ్రీ రాములవారి ఆలయంలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని గ్రామ గ్రామాన ఆలయాల్లో ప్రత్యేక అలంకరణ చేశారు. సీతారామ సమేత హనుమాన్ విగ్రహాలకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి ఆలయాల్లో భక్తులు సామూహిక రామనామ స్మరణ చేస్తూ రాముని యొక్క కీర్తనలతో , హనుమాన్ చాలీసా పారాయణ, భజన కార్యక్రమాలతో ఉప్పొంగి పోయారు. గ్రామాల్లోని వీధుల గుండా జైశ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. ఇంటిపై కాషాయ జెండాల కట్టి పూజించారు. సాయంకాలం ప్రతి ఇంటి ముందు శుభ ప్రతీకలుగా దీపాలను వెలిగించారు.

## సింగరేణి సంస్థ లో ఉత్తమ సింగరేణియన్ గా సురేష్ ఎంపిక

**-ఉత్తమ అధికారుల ఎంపిక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో ఈ నెల 26వ తేదీన నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ అధికారులను యాజమాన్యం ఎంపిక చేసింది. హైదరాబాద్ లోని కార్యాలయంలో పనిచేసే జిఎం(కో ఆర్డినేషన్) మసిరగాని సురేష్ ని ఉత్తమ సింగరేణియన్ గా ఎంపిక చేశారు. ఉత్తమ అధికారులుగా కొత్తగూడెం డివిజన్ పివికె-5 ఇంక్లైన్ లో పనిచేసే డివైఎస్ఈ(ఈఅండ్ఏం) చిత్తూరి శ్రీనివాస్, ఇల్లందు డివిజన్ ఏరియా స్టోర్స్ లో పనిచేసే ఈఈ(ఈఅండ్ఏం) బోడ నాగేశ్వర రావు, మణుగూరు డివిజన్ పీకే ఓసీపీ లో పనిచేసే ఎస్ఈ(ఎస్ఏంఏంసి) సిహెచ్.శ్రీనివాస రెడ్డి, ఆర్జీ-1 డివిజన్ జిడికే-2,2ఏ,5 మైన్స్ కాలరీ మేనేజర్ అనీల్ గబాలే, ఆర్జీ-2 డివిజన్ జీడీకే-ఓసీపీ-3 లో పనిచేసే అడిషనల్ మేనేజర్ ఆర్.రమేష్, ఆర్జీ-3 డివిజన్ సిహెచ్ పీ లో పనిచేసే డివైజీఎం(ఈఅండ్ఏం) కాశీ విశ్వేశ్వర రావు, ఏపీఏ డివిజన్ లో పనిచేసే ఎస్ఓఎం కే.జనార్దన్, భూపాలపల్లి డివిజన్ కెటికే ఓసీపీ-2 లో పనిచేసే డిజిఎం టి.వెంకటరమణ రెడ్డి, బెల్లంపల్లి డివిజన్ లో పనిచేసే అడిషనల్ జీఎం మోకాళ్ళ తిరుమల రావు, మందమర్రి డివిజన్ లో పనిచేసే ఏజీఎం జోస్యుల నాగరాజు, శ్రీరాంపూర్ డివిజన్ ఎస్ఆర్ పి ఓసీపీ లో పనిచేస్తున్న డివైఎస్ఎస్ఓ ఎన్నపురెడ్డి సంపత్, ఎస్టీపీపీ లో పని చేస్తున్న ఏజీఎం(సివిల్) కె.సత్యనారాయణ, కార్పొరేట్ లో పనిచేస్తున్న జీఎం(పర్సనల్, వెల్ఫేర్, ఆర్ సి) కట్ట బసవయ్య ని యాజమాన్యం ఎంపిక చేసింది. వీరందరిని 26వ తేదీన కొత్తగూడెం లో జరిగే సెంట్రల్ ఫంక్షన్ లో ఘనంగా సన్మానించారు.

## శ్రీరామ నామస్మరణ తో మారుమ్రోగిన దేవాలయాలు భక్తుల సంబరాలు

**- ఆలయాల్లో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాలు**

**సూర్య ముత్తారం**

అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం ముత్తారం మండలంలోని పలు దేవాలయాల్లో భక్తులతో రామ నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయాల్లో విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. లక్కారంలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ సురేందర్ క్వింటల్ బియ్యం అన్నదానం కోసం అందజేశారు. సీతంపేట గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తుల సహకారంతో అన్నదానం చేశారు. గ్రామాల్లో అయోధ్య నుండి తీసుకు వచ్చిన అక్షింతలు చల్లుకొని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని ప్రతి ఇంటిలో దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల ముత్తయ్య పటేల్, లక్కారం సర్పంచ్ లలిత, మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి, సీతంపేట సర్పంచ్ పులిపాక నాగేష్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, మాజీ సర్పంచ్ గంగుల రాజలింగు యాదవ్, లింగం రామయ్య, గంగుల కుమార్ యాదవ్, లింగం పెద్ద మల్లయ్య, చంద్రయ్య, గంగుల రాజయ్య, నూనెటి మధుకర్, రాపల్లి మల్లేష్, లక్కేపురం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## తిప్పాయపల్లి సర్పంచ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

**- ఉన్న రోడ్డుపై మళ్లీ సీసి రోడ్డు - నిధుల దుర్వినియోగం**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల లత- మల్లేశం పై సోమవారం రోజు జగిత్యాల జిల్లా కలెక్టర్ కు మాజీ సర్పంచ్ బొడ్డు డేవిడ్ సోలోమోన్ ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లోని ప్రస్తుత సర్పంచ్ మ్యాకల లత- మల్లేశం ఇంటి నుండి కత్తి పర్శరాములు ఇంటి వరకు మెయిన్ రోడ్డు వరకు గతంలో 2017- 2018 సంవత్సరం లో సీసీ రోడ్డు పోయడం జరిగింది. అని తెలిపారు గతంలో పోసిన ఈ సీసీ రోడ్డు ఎలాంటి చెక్కు చెదరకుండా ఉన్నప్పటికీ మళ్లీ తిరిగి ఐదు సంవత్సరాలు గడవకముందే అక్టోబర్ 12, నుండి అక్టోబర్ 16,2023 తేదీ మధ్య కాలంలో గతంలో పోసిన సీసీ రోడ్డు పైన మరోక సారి కొత్త గా సీసీ రోడ్డు పోసి ప్రజా ధనం ను, నిధులను దుర్వినియోగం చేశారు అని కావున ప్రస్తుత సర్పంచ్ మ్యాకల లత- మల్లేశం పై తగిన విధంగా విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ను తిప్పాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు డేవిడ్ సోలోమోన్ కోరారు.